

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 91 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 22, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## ప్రజాస్వామ్యాన్ని పక్కదారి పట్టించొద్దు !





**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి**
**అదుపు తప్పుతున్న అరాచకాలను తరిమికొట్టండి**
**ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్న హత్యా రాజకీయాలను నిర్మూలించండి**
**ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలి**
**ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలి**
**హత్యలు పెంచిపోషిస్తున్నారు ప్రజల్ని భయపెడుతున్నారు**
**డ్రగ్స్ పదార్థాలను పూర్తిగా నిర్మూలించండి**
**చట్టపరిధికి లోబడి పని చేయాలి**
**దేశం నలుమూలల ప్రజాస్వామ్య హక్కులు పెంపొందించబడాలి**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ప్రజాస్వామ్యంతో పరాశకాలాడోద్దని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. దేశం నలువైపులా ప్రజాస్వామ్యానికి రక్షణ కరువవుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు సరైన విధంగా న్యాయం జరగడం లేదని బాధ వ్యక్తపరచారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా పేద ప్రజలకు హక్కులు కల్పిస్తూ న్యాయం చేస్తే కొంతమంది ప్రజా నాయకులు వాటిని కాలరాస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ప్రజా నిధులు దుర్వినియోగపర్చకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలపై ఉందన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగినప్పుడే ప్రజాస్వామ్యం రక్షణకు విలువ ఉంటుందన్నారు. ప్రభుత్వాల పరిపాలన విధానంలో అక్రమార్కులపై చర్యలు జరగడం లేదన్నారు. ప్రభుత్వ అధికారులు ఎన్ని తప్పులు చేసినా ఎన్ని అక్రమాలకు పాల్పడిన ప్రజాస్వామ్యబద్ధంగా శిక్షించబడాల్సి ఉన్నప్పటికీ చాలాచోట్ల రాజకీయ పలుకుబడితో తప్పించుకుంటున్నారన్నారు. వ్యవస్థలలో ఉన్నతమైన మార్పులు తీసుకురాగల అత్యుత్తమ అధికారుల ద్వారా మాత్రమే ప్రజాస్వామ్య విలువలు కాస్తయినా కాపాడబడుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇతర పార్టీల నాయకులు అప్రజాస్వామికబద్ధంగా ప్రభుత్వ విరుద్ధపు వాక్యాలను ప్రజలపై రుద్దుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యపరుస్తున్నారన్నారు. ఏం చేసైన ప్రభుత్వాలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టాలనే

- మిగతా 5లో..



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాము

**- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా దోమ మండలం శివారెడ్డి పల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మొదటి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదవాళ్లకు ఇల్లు కట్టియాలనే ప్రధాన లక్ష్యంతో రూ. 5 లక్షలతో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతగా ప్రతి మండలంలో ఒక గ్రామానికి పూర్తిస్థాయి లబ్ధిదారులకు ఇల్లు కట్టిస్తున్నామని ఈ సందర్భంగా శుక్రవారం నాడు తన సొంత ఊరు శివారెడ్డి పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టడానికి భూమి పూజ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించడానికి ప్రభుత్వం ఉచిత ఇసుకను, ఇసుకతో పాటు సీకు సిమెంటు లాంటి వాటిని కూడా తక్కువ ధరకు ఇచ్చేటట్టు మాట్లాడుతామని తెలిపారు. ప్రతి సంవత్సరం 35000వేలా ఇండ్లు కట్టేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని ఐదేళ్లలో సుమారు 20 వేల ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక ఇల్లు కూడా ఈ పరిగి నియోజకవర్గంలో కట్టియలేదని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే నాలుగేళ్లలో ప్రతి పేదవాడికి ఇల్లు అందియడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఇదే కాకుండా రైతు భరోసా ద్వారా ఎకరాకు రూ. 12 వేలను ఇస్తున్నామని ఉచిత కరెంటు 500 కి సిలిండర్ లాంటి పథకాలతో పేదవారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని ఉందని తెలిపారు. ఈరోజు నారాయణపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి స్పష్టంగా నిరుపేదలకు ఇల్లు కట్టిస్తామని తెలిపారని ఇచ్చిన మాట ప్రకారం చేసి చూపిస్తారన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధిత అధికారులు హౌసింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు ఎంపీడీవోలు పాల్గొన్నారు.



## పేదలందరికీ విద్యను అందించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి

**ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**




నిరుపేదలకు విద్య అందుబాటులోకి వచ్చినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథాన నడుస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఎన్ని రకాలుగా మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ వాటిని అందిపుచ్చుకున్నప్పుడే సరైన ఫలితాలు వస్తాయని చెప్పారు. నారాయణపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ, హాస్టల్ భవనాలు, నర్సింగ్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, 50 ఏళ్ల ప్రజా జీవితంలో ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించిన చిట్టెం నర్సిరెడ్డి పేరును ఈ మెడికల్ కాలేజీకి పెట్టడం సముచితంగా ఉంటుందని అన్నారు. పేదలకు విద్య అందుబాటులోకి తీసుకురావడానికి మా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టు రంగుల గోడలు, అద్దాల మేడలు అభివృద్ధి తీసుకురావు. నిజమైన పేదవాడికి సంక్షేమం అందినప్పుడు, ముఖ్యంగా విద్య వారికి చేరినప్పుడే అభివృద్ధి చెందుతుంది. రంగుల గోడలు, అద్దాల మేడలు ప్రభుత్వం నిర్మించగలదు. కానీ విద్యలో రాణించాలంటే వాటిని సరైన విధంగా ఉపయోగించుకున్నప్పుడే దాని ఫలితాలు అందుతాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం తిరస్కరించినప్పటికీ ప్రభుత్వం, అధికారులు తీవ్రంగా ప్రయత్నించి రాష్ట్రంలో 8 మెడికల్ కాలేజీలకు అనుమతి తీసుకొచ్చారు. ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. డాక్టర్ వృత్తి ఒక ఉద్యోగం కాదు. ఒక బాధ్యత. మీరంతా గొప్ప డాక్టర్లుగా రాణిస్తే రాష్ట్రానికి మంచి సేవలు అందించగలరఅని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ భవనాలతో పాటు ఈ సందర్భంగానే ముఖ్యమంత్రి జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, లోక్ సభ సభ్యురాలు డీకే అరుణతో పాటు జిల్లా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సామాన్య రైతులపై పోలీసుల అరాచకం

**సామాన్య రైతులను కట్టడి చేసే పద్ధతి ఇదేనా**
**అటవీ శాఖ భూములు అయితే రెవెన్యూ అధికారుల నివేదికలెక్కడ**
**సామాన్య రైతులు భూమిని సాగుచేస్తున్నరే తప్ప కబ్జాలు చేయడం లేదు**
**అసలు కబ్జాదారులని వదిలేసి సామాన్యుల వెంట పడుతున్న పోలీసులు**
**రైతులపై దాడులు చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది**
**కల్మషం లేని రైతులను కంటికి అద్దుకోవాలి గాని కసాయిలా దాడి చేస్తామనడం సిగ్గు చేటు**
**తాళ్లతో కట్టేసి బూటు కాళ్లతో తన్నుతూ రైతులపై దాడి చేసిన పోలీసులు**
**అటవీ భూములను సాగు చేస్తున్నారని దాడి**

2



# సంపాదకీయం

## లక్ష్యాలకు దూరంగా

### పర్యావరణ పరిరక్షణ సదస్సులు

ప్రపంచం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలపై ఐక్యరాజ్యసమితి గత సంవత్సర కాలంలో నాలుగు సదస్సులు జరిపింది. అందులో ముఖ్యమైనది, నవంబర్-డిసెంబర్ (2024)లో జరిగిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్-సి.ఒ.పి)-29. అది 'బాకు' నగరం (అజర్ బైజాన్)లో జరిగింది. ఈ నగరం వింతగా సముద్రమట్టం కంటే కిందనుండే ప్రదేశం. వాతావరణ తీవ్రతలకు వేగంగా గురయ్యే ప్రదేశాలలో ఇదొకటి. ఈ సమావేశాలు 2023లో జరిగిన దుబై నగర (అరబ్ ఎమిరేట్స్) కాప్-28కి కొనసాగింపుగా జరిగాయి. అదేవిధంగా 2024లో జీవ వైవిధ్యత సంరక్షణపై కొలంబియాలోనూ, భూముల ఎడారీకరణ, కరువుపై సౌదీ అరేబియాలోనూ, ప్లాస్టిక్ వాడకంపై దక్షిణ కొరియాలోను చర్చలు జరిగాయి. ఈ సదస్సులలో వివిధ దేశాల (193) ప్రభుత్వ ప్రతినిధులు, విధాన నిర్ణయ నిపుణులు, పరిశ్రమాధిపతులు, స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశాల ద్వారా అనుకొన్న లక్ష్యాలు సాధించే దిశగా అన్ని దేశాలు కృషి చెయ్యాలని, వాటికి తగిన సాంకేతికాలు, ఆర్థికదన్ను సదరు దేశాల మధ్య విస్తరించబడాలని ఐక్యరాజసమితి ప్రణాళిక రూపొందించింది. ఈ నాలుగు సదస్సులు ఎప్పటిలాగే లక్ష్యాలకు దూరంగానే ముగిశాయి. ఈ నాలుగు అంశాలు ఒకదానికొకటి ముడిపడి వున్నాయి. జీవ వైవిధ్యతకు కలుగుతున్న సంక్షోభం పర్యావరణ పరిరక్షణతో ముడిపడి ఉంది. అలాగే పర్యావరణ పరిరక్షణలో కీలకమైన సాంకేతికాల వినియోగంతో ముడిపడి వుంది. ప్లాస్టిక్ వాడిక సామాజిక అంశాలు, భూ భాగాల క్షీణత కూడా పర్యావరణ పరిరక్షణతో ముడిపడి వున్నది. వీటివల్ల వలస వాదుల పీడనకు గురైన జాతులు, వర్ధమాన దేశాలు (బీద దేశాలు) అధికంగా నష్టపోతున్నాయని అర్థమౌతూనే వుంది. ఈ సంక్షోభాలు తీవ్రమౌతూనే ఉన్నాయి. ప్రపంచం ప్రమాదపుటంచుల్లోకి నెట్టబడుతున్నదని అనుభవాలు తెలుపుతూనే ఉన్నాయి. ఈ రకమైన చర్చలు గత 35 సంవత్సరాలుగా వివిధ దేశాల్లో జరపటం ఆనవాయితీగా మారింది. ఆచరణకు నోచుకోని తీర్మానాలను రూపొందించటమూ మానటం లేదు. గత సంవత్సరం జరిగిన ఈ నాలుగు సమావేశాల చర్చలు కూడా సమస్య పరిష్కార దిశలో లేవనే చెప్పాలి. ఒకవేళ పరిష్కారాలు సూచించినా, అవి ఆచరణకు అనుకూలమైనవని ఎక్కువ మంది భావించలేకపోతున్నారు. కారణమేంటి? ధనిక దేశాలకు, పేద దేశాలకు మధ్య ఉన్న అవసరాలు, అవకాశాలు భిన్నంగా ఉండటం ముఖ్య కారణమని తెలుస్తూనే ఉంది. అదేవిధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ధనిక దేశాలు ఆర్థిక, సాంకేతిక సహకారం అందించడంలేదు. దానికి ముఖ్య కారణం అభివృద్ధి చెందిన దేశాల మధ్య ఉన్న 'పోటీ', రాజకీయ ఎత్తుగడలు, ప్రపంచాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవాలనే హస్వ దృష్టి. అలాగే పూర్తిగా కార్పొరేట్ల పరిష్వంగంలో చిక్కుకున్న ప్రభుత్వాధినేతలు. కొలంబియాలో జరిగిన జీవ వైవిధ్యతను కాపాడుకొనే చర్చలు విఫలం కావటానికి మూలం, భూ వనరులను, సాంకేతికాలను వినియోగించే విధానాల పరమైన విభేదాలు. దక్షిణ కొరియాలో జరిగిన ప్లాస్టిక్ వినియోగం వల్ల వాటిల్లే ప్రమాదంపై చర్చల్లో వాణిజ్య కార్పొరేట్లకు పర్యావరణ ఉద్యమకారుల మధ్య అంతరం. అలాగే "బాకు" నగరంలో జరిగిన చర్చల్లో, పెట్రోలు ఉత్పత్తి దేశాల మధ్య, బొగ్గుపై ఆధారపడుతున్న దేశాల మధ్యనున్న విరుద్ధ అవగాహనలు, సాంకేతికాల విస్తరణకు సిద్ధపడని కార్పొరేట్ సంస్థల అభిప్రాయాలు%ొ%వెరసి సరైన తీర్మానాలకు నోచుకోలేదు.

ప్లాస్టిక్ ఎగుమతుల వల్ల ఆర్థిక లబ్ధి పొందుతున్న దేశాలు, తమకు అనుకూలమైన ప్రతిపాదలను చేశారు. అలానే శిలాజ ఇంధనాలు (పెట్రోలియం) ద్వారా ఆర్థిక వ్యవస్థను నడిపే దేశాలు వాటి నియంత్రణ విషయంలో సుముఖంగా లేవు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు కావాల్సిన ఆర్థిక సహకారమిచ్చేందుకు మిగతా దేశాలు సుముఖంగా లేవు. అనగా సాలీనా 700 బిలియన్ డాలర్ల ఖర్చుకు జీవ వైవిధ్యత వున్న బడుగు దేశాలు వెనకాడుతున్నాయి. వాతావరణ తీవ్రతల్ని అదుపులో ఉంచేందుకు కావాల్సిన 1.3 ట్రిలియన్ డాలర్ల సహాయాన్ని ధనిక దేశాలు ఇవ్వటానికి సిద్ధంగా లేవు. పైగా ప్రభుత్వేతర సంస్థలు, వ్యాపార వ్యవస్థలు (ధనిక దేశాల్లోవి) ఈ నిధిని సమకూర్చే విధంగా ప్రయత్నం చేయగలవని, అప్పటి వరకు కేవలం 300 బిలియన్ డాలర్లకు అందించగలమని ధనిక దేశాల ప్రతినిధులు చెప్పారు. ధనిక దేశాలకనుకూలంగానే తీర్మానాలు రూపొందాయి. అయినా ఆ నిర్ణయాలు ఆచరణలో అమలుకావడం కష్టమన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. కోపెన్‌హెగెన్, డెన్మార్క్ (2009) సదస్సుల నిర్ణయం ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలు, 2020 నాటికి అభివృద్ధి చెందే దేశాలకు 100 బిలియన్ డాలర్ల నిధి సమకూర్చాలి. అయితే ఆ నిధి 2022 వరకు కూడా సమకూర్చబడలేదు. తరువాత అందించిన నిధితో అనుకున్న ప్రణాళికలను అమలు చెయ్యటంలో విఫలమైనాయి. కొనసాగింపుగా జరిగిన పారిస్ సదస్సు నిర్ణయాల అమలు అమెరికా వలన వెనకబడిపోయింది. కాప్ 28 (దుబై) ప్రకారం నిధి సమకూర్చటంలో అభివృద్ధి చెందిన దేశాల పాత్రను స్పష్టంగా తేల్చబడ్డది. ఆ సమావేశానికి అధ్యక్షుడైన సుల్తాన్ అహ్మద్ ఆల్బర్ (యు.ఎ.ఇ పారిశ్రామిక మంత్రి, అబుదాబి ఆయిల్ కంపెనీ యజమాని) తన వ్యక్తిగత పలుకుబడితో నిధికి తగిన వనరులను సమకూర్చటం మొదలెట్టాడు. ఈ నేపథ్యంలో కాప్ 29 సమావేశం 1.3 ట్రిలియన్ డాలర్ల నిధిని సమకూర్చాలని ఎక్కువ దేశాలు (భారత దేశంతో సహా) కోరాయి. ఆ నిధిని 2030 నాటికి అభివృద్ధి చెందే దేశాలకు అందించాలని తీర్మానించాయి. కాని అభివృద్ధి చెందిన దేశాలు కేవలం 300 బిలియన్ డాలర్ల నిధినే 2035 నాటికి సమకూరుస్తామని తేల్చాయి. మరి వర్ధమాన దేశాల ఆచరణ ఎలా వుంది? దానికి ఉదాహరణగా భారతదేశ అనుభవాన్ని చూద్దాం. మాంట్రియల్ (కెనడా) సమావేశం (2009) నుండి ఈ చర్చల్లో భారతదేశం పాల్గొంటూనే ఉంది. ఆ తీర్మానంలో పేర్కొన్న "ఓజోన్ పొర రక్షణ" కార్యక్రమానికి తగిన ప్రణాళికల్ని అమలు జరుపుతామని నొక్కిచెప్పింది. అయితే అది అమలు చెయ్యటంలో చాలా దేశాల మాదిరి భారతదేశం వెనకబడ్డది. శిలాజ ఇంధనాల వాడకంలో, వ్యవసాయ రసాయనాల వినియోగంలో, క్లోరోఫ్ల్యూరో కార్బన్లను నియంత్రించటంలో విఫలమైంది. అందుకే ఇప్పుడు 1.3 ట్రిలియన్ డాలర్ల నిధి కోసం, సంక్షోభపు అంచుల్లోకి నెట్టబడ్డ దేశాల మాదిరిగా ఎదురు చూస్తున్నది. అందులో 600 బిలియన్లు గ్రాంట్ రూపంలోనూ, టెక్నాలజీల పరంగానూ ఉండాలని కోరుతున్నది. పైగా 2026 నాటికి "భారత కార్బన్ బడ్జెట్" రూపొందుతుందని చెప్పుకొచ్చింది. అయినా మనం బొగ్గును వదల్లేం! పెట్రోలియం దిగుమతుల్ని తగ్గించలేం. ప్లాస్టిక్ వస్తువుల్ని అదుపు చెయ్యలేం. ఫ్లెక్సీలు లేకుండా బతకలేం. జీవ వైవిధ్యమున్న ప్రాంతాల్ని, ముంపు భూముల్ని రక్షించలేం. 2022-2024ల్లో సంభవించిన తుఫాన్లు, వేసవి తాపాలు మనల్ని హెచ్చరిస్తున్నా, మన లక్ష్యం వాణిజ్య కార్పొరేట్లకు రాయితీలు, ఓటర్లకు తాయిలాలు! అందుకే మనం "హిపోక్రసీ" ప్రహసనంలో ప్రముఖులం.

## నైతిక విలువలు పాటించండి


న్యూఢిల్లీ : ఐటీ రూల్స్‌లోని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఓటిటిలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఎ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది. సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌లోని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను సామాజిక మాధ్యమాలు, ఓటిటి ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్‌ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలి' అని ఆ ప్రకటనలో పేర్కొంది. ఇటీవల 'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో యూట్యూబర్ రణ్‌వీర్ అల్లాబాదియా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేంద్రం ఈ హెచ్చరిక చేసింది.

## ఉచితాలు మాట సరేగాని.. రుణ మాఫీ సంగతేంటి?

ఉచితాలతో సోమరితనం పెరుగుతుందని అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఉచితాలంటే ఏమిటి? రాయితీల మర్మం ఏమిటి? ఇదే ఇప్పుడు చర్చనీయాంశం. మరోవైపు రాష్ట్రంలో రాహుల్‌గాంధీ కులం ఏమిటి, మతం ఏమిటని బీజేపీ నాయ కులు ప్రశ్నించారు. వెలమలు ఎందరు? రెడ్లు ఎందరు? అన్న చర్చ మరొకరు ప్రారంభించారు. రాష్ట్రంలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఉచితాలకు, కులగుణనకు ఉన్న సంబంధం కూడా పరిశీలించాలి. ఎరువులు, పురుగుమందుల మీద ఇచ్చే సబ్సిడీలు రైతులకు పెట్టుబడి భారం తగ్గిస్తాయి. విద్యుత్తు, మంచినీరు, రేషన్ సరుకుల మీద ఇచ్చే సబ్సిడీలు, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పేద కుటుంబాల మీద భారం తగ్గిస్తాయి. వృద్ధులకు, మహిళలకు, వికలాంగులకు ఇచ్చే పింఛన్లు వారి రోజువారీ ఆదాయానికి తోడవుతాయి. ఎంతోకొంత కొనుగోలు శక్తి పెంచుతాయి. కేంద్ర బడ్జెట్‌కు ముందురోజు ప్రవేశపెట్టిన ఆర్థికసర్వే రిపోర్టు, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయినందువల్ల సరుకుల అమ్మకాలు తగ్గాయని చెప్పింది. ఉపాధి అవకాశాలు పడిపోయాయని, ధరలు పెరిగాయని, ఆహార సరుకుల ధరలు మరింత పెరిగాయని తేల్చింది. ఆర్థిక వ్యవస్థ మీద వీటి పర్యవసానాలు తీవ్రంగా ఉన్నాయని హెచ్చరించింది. రానున్న కాలంలో అంతర్జాతీయ మార్కెట్ ఒడిదుడుకులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించే పన్నులు మన ఎగుమతులకు ఆటంకాలు కానున్నాయని కూడా చెప్పింది. ఇప్పటికే మన ప్రధాని అమెరికా పర్యటనలో, పన్నులు పెంచి తీరుతామని మోడీ ముఖం మీదనే చెప్పారు ట్రంప్. అంటే సరుకులు దేశంలో అమ్ముడుపోవు. విదేశాల్లో అమ్ముకునే అవకాశాలూ తగ్గిపోతాయి. ఇది రానున్న ప్రమాదం. గత ఐదేండ్లుగా నెలసరి వేతన జీవులకు, స్వయం ఉపాధి కార్మి కులకు నిజవేతనాలు పడిపోయాయని ఆర్థిక సర్వే రిపోర్టు స్పష్టం చేసింది. ఈ పరిస్థితుల్లో పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వెచ్చించే ప్రతి రూపాయి ప్రజల కొనుగోలు శక్తి పెంచుతుంది. ధరల పెరుగుదలతో ప్రస్తుతం పేదల ఆదాయం తిండికే సరిపోతున్నది. పారిశ్రామిక సరుకులు కొనగల స్థితి లేదు. అందుకే పేదలకు ప్రభుత్వం ఏ రూపంలో ఆర్థిక సహాయం చేసినప్పటికీ అది బట్టలు కుట్టించుకోవడానికో, చెప్పులకో, టూత్ బ్రష్‌కో, టూత్ పేస్టుకో, ఆడపిల్లల బొట్టుబిళ్లలకో, పౌడర్ డబ్బాల కొనుగోళ్లకో ఉపయోగిస్తారు. ఇందుకు భిన్నంగా రాయితీల పేరుతో పాల కులు బడాబాబులకు లక్షల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారు. ఫలితంగా వారి ఆస్తులు పెంచుకుంటున్నారే తప్ప పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించేవైపు వారి దృష్టి లేదు. ముఖేశ్ అంబానీ కొడుకు పెండ్లికి రూ.ఐదు వేల కోట్లు ఖర్చు చేశారు. పెండ్లికొడుకు ఉంగరం ఖర్చు 9.5కోట్లు. చేతి గడియారం విలువ 22కోట్లు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలను ఇలాంటి దుబారా ఖర్చులకు వినియోగిస్తున్నారు. ఈ డబ్బును పెట్టుబడిగా వినియోగిస్తే ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు, ఉత్పత్తి పెంచవచ్చు. అది స్థూల జాతీయోత్పత్తిని పెంచుతుంది. గతంలో మోడీ ప్రభుత్వం పది శాతం కార్పొరేట్ పన్ను తగ్గించడం ద్వారా ప్రభుత్వం వదులుకున్న ఆదాయం ఏటా రూ.ఒక లక్షా నలభైఐదు వేల కోట్లు. ఇది పెట్టుబడుల్లోకి రాలేదని, బడాబాబులు ఆస్తులు పెంచుకున్నారని తర్వాత తేలింది. రాయితీల పేరుతో వీరికిచ్చేవన్నీ ఉచితాలు కాదా? కార్మికులు కంపెనీల్లో, వ్యవసాయ కూలీలు భూమి మీద పని చేస్తారు. యజమానులు వీరికి తగిన వేతనం చెల్లించటంలేదు. ఫలితంగా వారి ఆదాయం తిండి ఖర్చుకే సరిపోవడంలేదు. వీరికి కనీసం నెలకు రూ.26 వేలు వేతనం చెల్లించాలని ఆదేశించడానికి పాలకులు సిద్ధంగా లేరు. ప్రభుత్వం సహాయం చేయవలసింది ఈ పేదలకు. కానీ యజమానులకే రాయితీలిస్తున్నది ప్రభుత్వం. సమాజంలో సరుకులు బడాబాబులు మాత్రమే కొంటే సరిపోదు. ప్రజలందరూ కొనుగోలు చేసినపుడే ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుంటుంది. అంబానీ అయినా, అదానీ అయినా, కార్మికుడైనా, వ్యవసాయ కార్మికుడైనా ఒక మనిషి వాడేది ఒక సబ్బు, ఒక టూత్ పేస్టు, ఒక టూత్ బ్రష్. 143కోట్ల మంది ప్రజలకు ఆర్థిక సహాయం అందితే 143కోట్ల సబ్బులు, బ్రష్‌లు, పేస్టులు అమ్ముడవుతాయి. ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. ఈమాత్రం సోయి లేని పాలకులు కష్టం చేసేవారికి ఇచ్చే సబ్సిడీలు, సహాయాలను ఉచితాల పేరుతో ఈసడించుకుంటూ లాభాలు పీల్చే జలగల్లాంటి బడాబాబులకు మాత్రం రాయితీలు గుప్పిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వాడే ప్రతి మాటా, చేసే ప్రతి వ్యాఖ్య ఆచితూచి చేయటం అవసరం. న్యాయమూర్తులు చెప్పే మాటల ప్రభావం సమాజం మీద ఎక్కువగా ఉంటుంది. బాధ్యతారహిత పాలకులు న్యాయమూర్తుల వ్యాఖ్యలను దుర్వినియోగం చేస్తారు. కుటుంబ ఆదాయంలో విద్య, వైద్యం, ఇంటి కిరాయిలకే మూడొంతులు పోతున్నది. మిగిలిన పావు వంతు మాత్రం ఇతర కుటుంబ అవసరాలకు వెచ్చించవలసి వస్తున్నది. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందిస్తూ, అందరికీ ఇంటి సౌకర్యం, చవకగా ప్రయాణ సౌకర్యం, కనీస వేతనాలు, ఉపాధి అవకాశాలు, రైతులకు మద్దతు ధర కల్పించి సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థను అమలు జరిపితే ఎవరూ ఇన్నిరకాల సంక్షేమ పథకాలు కోరుకోరు. కానీ ప్రయివేటీకరణ పేరుతో ప్రభుత్వం వీటిని కార్పొరేట్ సంస్థలకు వదిలేసింది. దీని ఫలితమే పెరుగుతున్న ఆర్థిక అసమానతలు. కొనుగోలు చేసే ప్రతి సరుకు మీదా సాధారణ ప్రజలు పన్ను కడుతున్నారు. నిజానికి ప్రభుత్వానికి అందుతున్న పన్ను ఆదాయంలో అత్యధిక భాగం సాధారణ ప్రజలు చెల్లించేదే. పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు, ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్‌లు ఏది చెపితే అదే సిద్ధాంతం అవుతున్నది. బడాబాబులకు ఏది లాభం అనుకుంటే అదే వీరు చెపుతున్నారు. అవే పాలకుల విధానాలు అవుతున్నాయి. ఒకప్పుడు ప్రభుత్వరంగ సంస్థలు, సహకార రంగం, సంక్షేమ రాజ్యం అన్న నినాదాలు ఇట్లా వచ్చినవే. నిజానికి సంక్షేమ పథకాల పేరుతో పెద్దఎత్తున ప్రభుత్వం ఖర్చు పెట్టాలని పెట్టుబడిదారీ ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ చెప్పారు. అందుకే దీన్ని 'కీనిషియన్ సిద్ధాంతం' అంటారు. సంక్షేమ పథకాలు, నిరుద్యోగ భృతి, ఆహార సబ్సిడీ, ధరల స్థిరీకరణ తదితర పేర్లతో ప్రభుత్వం జోక్యం చేసుకుని పెద్ద ఎత్తున ఖర్చు చేయాలన్నాడు. ఆదాయాన్ని బట్టి పన్ను విధించాలన్నాడు. 70వ దశకంలో ప్రారంభమైన సంక్షేమ పథకాలన్నీ ఈ సిద్ధాంతం పర్యవసానమే. ప్రపంచబ్యాంకు, ఐఎమ్ఎఫ్‌ల ఏర్పాటుకు సహకరించిన ఆర్థికవేత్త కీన్స్. ఆ ప్రపంచబ్యాంకు విధానాలే ఇప్పుడు మన దేశాన్ని వెన్నాడుతున్న విషయాన్ని చూస్తున్నాం. బడాబాబుల ప్రయోజనాల కోసమే ప్రభుత్వరంగం, సహకార రంగం స్థానంలో ఇప్పుడు ప్రయివేటీకరణ తెచ్చారు. సంక్షేమ రాజ్యం స్థానంలో మార్కెట్ ఆర్థిక వ్యవస్థ అన్నారు. సంక్షేమ పథకాలను ఉచితాలని హేళన చేస్తున్నారు. వీటితో ప్రజల కొనుగోలుశక్తి తగ్గి ఆర్థిక వ్యవస్థలు చితికిపోయాయి. ప్రపంచంలో అనేక దేశాల్లో ప్రజల్లో అశాంతి ప్రబలింది. ఇప్పుడు ఈ బడాబాబుల సమర్థకులే ప్రపంచబ్యాంకు రూపంలో ప్రజల సంక్షేమం, సమ్మిళిత అభివృద్ధి పేరుతో సుద్దులు వల్లిస్తున్నారు. అంటే బడాబాబుల ప్రయోజనాల కోసం అవసరమైనపుడు సంక్షేమ పథకాలనీ, లేనప్పుడు ఉచితాలనీ మాట్లాడతారు. సరళీకృత ఆర్థిక విధానాల ఫలితంగా నిజ వేతనాలు, ఉపాధి అవకాశాలు పడిపోయాయి. నిరుద్యోగం, ధరలు పెరిగాయి. ప్రజల్లో అసంతృప్తి విస్తరించింది. ఇది ప్రతిఘటన రూపం తీసుకోకుండా కులాల చుట్టూ, మతాల చుట్టూ ప్రజల భావోద్వేగాలు పెంచుతున్నారు.


దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీల్లోనే పేదరికం, నిరుద్యోగం అత్యధికం. దీనికితోడు తరతరాలుగా సమాజాన్ని కులవివక్ష పట్టి పీడిస్తున్నది. ఒకవైపు కులవ్యవస్థ, భూస్వామ్య సంబంధాలు, మరోవైపు పెట్టుబడిదారీ విధానం విస్తరణ ఫలితంగా ఆర్థిక, సామాజిక అసమానతలు వేగంగా పెరుగుతున్నాయి. అందుకే కులగణన సమస్య ముందుకొచ్చింది. కుల వ్యవస్థ కొనసాగించాలన్న ఆరెస్సెస్ విధానం ఫలితంగా మోడీ సర్కారు కులగణనకు నిరాకరిస్తున్నది. జనగణనతో పాటు కులగణన చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. ఆ సమాచారం ఆధారంగా ఆర్థిక, సాంఘిక, సామాజిక అసమానతల నిర్మూలనకు అవసరమైన విధానాలు రూపొందించవచ్చు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన కులగణనను కేవలం రిజర్వేషన్ల చుట్టూ తిప్పుతున్నారు. రాహుల్‌గాంధీ కులం గురించి, మతం గురించి బీజేపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. కులగణన నుంచి మోడీ ప్రభుత్వం తప్పించుకుంటున్న తీరుపై ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ వివాదం. అంతేకాదు, కులాంతర మతాంతర వివాహాలు ఆరెస్సెస్-బీజేపీలకు గిట్టవు. మోడీ కులం గురించి చర్చ పెడుతున్నందువల్లనే రాహుల్‌గాంధీ కులం అడుగుతున్నామని అనడంలో అర్థం లేదు. మోడీ తాను బీసీ అని చెప్పుకోవడం వల్లనే, అది నిజమా కాదా అన్న చర్చ సహజంగానే సాగుతున్నది. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణనలో కూడా అనేక లోపాలుంటాయి. కానీ వాటిని ప్రశ్నించే నైతిక అర్హత బీజేపీకి లేదు. కేంద్ర ప్రభుత్వమే కులగణన చేపడితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన సర్వేలో గానీ, కేసీఆర్ ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో గానీ ఉన్న లోపాలు పక్కకు పోతాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్‌కు కూడా సుప్రీంకోర్టు తీర్పు ఆటంకంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం చట్టం చేయడమే దీనికి పరిష్కారం. రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ ఎన్నికల వాగ్దానం మేరకు శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపాలి. కేంద్రం మీద ఒత్తిడి చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ఇవి పక్కనపెట్టి బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు వెలమల సంఖ్య, రెడ్ల సంఖ్య చుట్టూ చర్చ తిప్పుతున్నారు. కులాల కుంపటికి తెర లేపుతున్నారు. కులగణనను కులాల కుంపటికి దిగజార్చుతున్నారు. ఇది పాలకవర్గాల సహజ లక్షణం. కుల వ్యవస్థ, కుల వివక్ష నిర్మూలన వీరికి నచ్చదు. అందుకే కుల దురహంకార దాడులకు వ్యతిరేకంగా ఈ పార్టీల నాయకులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ, మంత్రులు గానీ స్పందించరు. బాధితులకు అండగా నిలవరు. ఇలాంటి సందర్భాలలో కేవలం కమ్యూనిస్టులు మాత్రమే బహిరంగంగా బాధితులకు అండగా నిలవటం మనం చూస్తున్నాం.

## ఎవరినో గెలిపించేందుకు బైడెన్ ప్రయత్నం



న్యూయార్క్ : 'ఓటర్ టర్నవుట్' కోసం భారత్‌కు 21 మిలియన్ల డాలర్లను కేటాయించాలని గత బైడెన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రశ్నించారు. 'బహుశా మరెవరినో గెలిపించేందుకు వారు ప్రయత్నించినట్లు వుంది.' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. మియామిలో ఎఫ్ఐఐ ప్రాధాన్యతా సదస్సులో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ట్రంప్ అంశంపై ఆందోళనలు వ్యక్తం చేశారు. అటువంటి ఆర్థిక సాయం భారత్‌కు చేయాల్సిన అవసర మేంటని ప్రశ్నించారు. భారత ఎన్నికల్లో ఓటు వేసే ఓటర్ల సంఖ్యను పెంచేందుకు అమెరికా సాయం చేయాల్సిన అవసరాన్ని ఆయన బుధవారం కూడా ప్రశ్నించారు. భారత్‌లో ఓటర్ల శాతాన్ని పెంచేందుకు ఎన్నికల కమిషన్‌కు యుఎస్ఎయిడ్ 21 మిలియన్ల డాలర్లను అందచేసిందని ఎలన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం వెల్లడించింది. ఆ నేపథ్యంలో ట్రంప్ పై విధంగా స్పందించారు. ఎఫ్ఐఐ సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ, తాను అధ్యక్షుడిని కాకముందు ప్రజల డబ్బు అంతా ఎక్కడకు పోతోందో కొన్ని ఉదాహరణలు వివరించారు. "21 మిలియన్ల డాలర్లు భారత్‌కు వెళ్ళాయి. అసలు భారత్‌లో మనం ఇంత మొత్తం ఖర్చు పెట్టాల్సిన అవసరమేముంది? బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితులను బలోపేతం చేసేందుకు 29 మిలియన్ల డాలర్లు అందచేశారు. ..నేపాల్‌లో జీవ వైవిధ్య పరిక్షణ కోసం 10మిలియన్ల డాలర్లు ఇచ్చారు. ఆసియా దేశాల పరిస్థితి బాగానే వుంది. వారికి మనం డబ్బు ఇవ్వాల్సిన అవసరం లేదు." అని ట్రంప్ పేర్కొన్నారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమేనని, ఇలాంటి జాబితా సుదీర్ఘంగా వుందన్నారు. ఏఏ అంశాలపై అమెరికా పన్నుదారుల డబ్బు ఖర్చు చేస్తున్నారో వివరిస్తూ ఫిబ్రవరి 16న డోజ్ ఒక జాబితా ఇచ్చింది. అందులో భారత్‌కు ఇచ్చిన మొత్తం గురించి వుంది. ఆ జాబితాలోని అంశాలన్నింటినీ రద్దు చేసామని డోజ్ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా యుఎస్ఎయిడ్ చేపట్టే మానవతా సాయాన్ని నిలిపివేస్తూ ఈ నెల 7న డోజ్ ఆదేశాలు జారీ చేసింది.

## క్రిమినల్ కేసులో విచారణకు దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్



సియోల్ : క్రిమినల్ కేసులో విచారణను ఎదుర్కొంటున్న దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ గురువారం కోర్టుకు హాజరయ్యారు. గతేడాది డిసెంబరులో దేశంలో కొద్ది గంటల పాటు సైనిక పాలన విధించి తిరుగుబాటుకు కుట్ర పన్నారన్న క్రిమినల్ అభియోగాలతో అరెస్టు చేయడంపై యూన్ తరపు న్యాయవాదులు వాదిస్తున్నారు. సియోల్ సెంట్రల్ జిల్లా కోర్టులో జరుగుతున్న విచారణకు అధ్యక్షుడు రావడంతో ఆ ప్రాంతమంతా గట్టి బందోబస్తు చేశారు. ఆయన మద్దతుదారులు వందల సంఖ్యలో ర్యాలీలు నిర్వహించారు. క్రిమినల్ కేసులో ఇలా విచారణను ఎదుర్కొంటున్న మొదటి సిట్టింగ్ అధ్యక్షుడు యూన్. ముందుగా సాక్షులను విచారించిన తర్వాత యూన్ తరపు న్యాయవాదులు ఆయన అరెస్టును రద్దు చేసి కస్టడీ నుండి విడుదల చేయాల్సిందిగా కోరుతూ చేసిన అభ్యర్థనను కోర్టు పరిశీలించనుంది. డిసెంబరు 14ను అధ్యక్షుడిని అభిశంసించిన తర్వాత ఆయన అధ్యక్ష అధికారాలను రద్దు చేశారు. ఇప్పుడు ఆయనను లాంఛనంగా పదవి నుండి తొలగించాలా లేక పార్లమెంట్ అభిశంసనను రద్దు చేసి, తిరిగి అధ్యక్ష పీఠంపై అధిష్టించాలా అని రాజ్యాంగ న్యాయస్థానం యోచిస్తోంది.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలులో వచ్చేనెల (మార్చి) 5వ తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ, పాఠశాల విద్య, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, పోస్టల్, ఆర్టీసీ, ఎన్పీడీసీఎల్, తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ అంశాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మార్చ్ 5వ తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణకు మొత్తం 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 39980 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను రాయనున్నారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సంబంధిత తేదీలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తగిన పోలీస్ బందోబస్తు



ఉండాలన్నారు. పరీక్ష ప్రశ్న పత్రాలు పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లడం, పరీక్ష అనంతరం జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్ కు తీసుకెళ్లడం వరకు పరీక్ష అధికారులు పోలీస్ భద్రత మధ్యనే చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలు ఉన్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వారికి వైద్యసేవలను అందించే విధంగా ఏఎన్ఎంలు, ఆశాలు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష తేదీలలో విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అధికారులు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల తేదీలలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఈవో వాసంతి, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఏసీపీ దేవేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెల్ల హరికృష్ణ సదాలక్ష్మీల 22వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్టును అందించడం జరిగింది






**కూకట్ పల్లి ఫిబ్రవరి 21 (జై భీమ్ న్యూస్)**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ సదాలక్ష్మీల 22వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కూకట్ పల్లి ఎల్లమ్మ బండ లోని జిల్లా పరిషత్ ఉన్నతం పాఠశాల, ప్రాథమిక పాఠశాల లో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థి, విద్యార్థులకు ప్యాడ్, పోచ్, పెన్, పెన్సిల్, స్కేల్, ఎరేజర్ గల ఎగ్జామినేషన్ కిట్టును అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వారితోపాటు మణికంఠ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూకట్ పల్లి ఆంధ్రప్రభ దినపత్రిక విలేకరి దాసరి రాహుల్ ప్రదీప్,బుల్లెట్ రవి, రవీందర్, అర్జున్, శ్రీనివాస్ తదితరులు వారితో పాటు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా పద్మజ, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, లక్ష్మప్ప, విట్టల్ గౌడ్, సిద్దయ్య, గోవిందు, సుధారాణి, విజయలక్ష్మి, కిరణ్మయి, స్లివారెడ్డి, అర్చన, మౌనిక, సరోజ, రజిత తదితరు తెల్ల హరికృష్ణ మరియు వారి బృందానికి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భద్రకాళి చెరువు మట్టిని ఇటుక బట్టీల యజమానులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఇటుక బట్టీల యజమానులు ఇటుకల తయారీకి, పొలాలను సారవంతం చేసుకునేందుకు రైతులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు, తదితర అంశాలపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణిలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. చెరువు పూడిక తీత ఎంతవరకు వచ్చింది, రోజుకు ఎంత తరలిస్తున్నారు, మట్టి నాణ్యత, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అనే వివరాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మాట్లాడుతూ భద్రకాళీ చెరువు పూడికతీత మట్టిలో ఇప్పటివరకు నాలుగు లక్షల 60 వేల క్యూబిక్ మీటర్లను తీసుకెళ్లేందుకు దరఖాస్తులను తీసుకెళ్లారని అధికారులు తెలిపారు. ఈనెల 28వ తేదీ వరకు గడువు ఉన్నందున మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని తరలించేందుకు రూట్ సర్వేను రేపటికల్లా పూర్తి చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్నవారు త్వరితగతిన మట్టి తీసుకువెళ్లేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు పూడికతీత మట్టి తరలించే, మట్టి తీసుకువెళ్లేందుకు వచ్చే వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అప్రోచ్ రోడ్డు ఉండాలన్నారు. వాహనాల రాకపోకలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా అధికారులు తగిన ఏర్పాట్లను చేయాలన్నారు. మట్టి తరలింపునకు మూడు షిఫ్టులలో పూడికతీత మట్టిని తరలించాలన్నారు. మట్టి తరలింపు సందర్భంగా చెక్ పోస్టును ఏర్పాటు చేసి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటుకల తయారీకి, రైతులు కూడా చెరువు మట్టిని వినియోగించుకోవచ్చునని అన్నారు. చెరువు మట్టి కావాలనుకునే రైతులు, ఇటుక బట్టీల యజమానులు ఇరిగేషన్ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, కుడా పిఓ అజిత్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, హనుమకొండ తహసిల్దార్ శ్రీపాల్ రెడ్డి, సీఐ సీతా రెడ్డి, మున్సిపల్ డీఈ సంతోష్, మైనింగ్, రవాణా, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



## పాత కక్షలతో గొడవ కత్తులతో దాడి

**ముగ్గురికి తీవ్ర గాయాలు**
**పలువురిపై కేసు నమోదు**
**హసన్ పర్తి ఎస్సై దేవేందర్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

బంధువుల పెళ్లికి వెళ్లినవారు పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని గొడవ పడ్డారు. కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. హసన్ పర్తి ఎస్సై దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో గురువారం జరిగిన సమీప బంధువుల వివాహ వేడుకకు భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపురం గ్రామానికి చెందిన రమేశ్, అన్వేశ్, కనకయ్య కుటుంబ సభ్యులు హాజరయ్యారు. తలంబ్రాల అనంతరం అందరూ కలిసి మడిపల్లిలో నివాసం ఉంటున్న వరుసకు బావ, బావమరుదులైన క్రాంతి, నరేశ్ ఇళ్లకు వెళ్లారు. వీరికి పాత గొడవలు ఉండటంతో వీటిని దృష్టిలో పెట్టుకుని ఒకరినొకరు తిట్టుకుంటూ ఇరు కుటుంబాల వారు గొడవకు దిగారు. ఆవేశంతో ఊగిపోయిన క్రాంతి, నరేశ్ వరసకు బావలైన రమేశ్, అన్వేశ్, కనకయ్యలపై కత్తులతో దాడి చేశారు. వారు తీవ్ర గాయాలతో స్పృహ కోల్పోవడంతో గాయపడిన ముగ్గురిని 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. క్రాంతి, నరేశ్ ఉద్దేశపూర్వకంగానే రమేశ్, అన్వేశ్, కనకయ్యలపై కత్తులతో దాడి చేశారు. దీనికి గాను క్రాంతి, జలేందేర్, నరేష్, రజితలపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుక

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాజీపేట మండలం సోమిడి లోని మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు తెలుగు శాఖ వారు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు సునీత, తెలుగు శాఖ అధ్యక్షులు ఎం జ్యోతి రాణి మాట్లాడుతూ మాతృభాష గొప్పతనాన్ని మరియు మాతృభాషల యొక్క ఆవశ్యకత గురించి వివరించారు, మాతృభాషలో విద్యాబోధన వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# వరంగల్ పోచంమైదాన్‌లో దారుణమైన సంఘటన

**రత్న హోటల్ ఎదురుగా, భారతి డిగ్రీ కళాశాల లైన్లో నివాసం ఉంటున్న జన్ను బాబు ఫ్యామిలీ**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

జన్ను బాబు కుమార్తె పల్లవి.., ఉర్సు ప్రాంతానికి చెందిన కోట చంద్రశేఖర్ తో ప్రేమ వివాహం చేసుకున్నట్లు సమాచారం. కొన్ని రోజుల పాటు బాగానే కలిసి ఉన్నారని, గత ఏడాది కాలంగా గొడవలు జరుగుతున్నాయి అని,.. ఏడాది నుండి దూరంగా ఉంటున్న అల్లుడు చంద్రశేఖర్ ఈ రోజు సాయంత్రం ఇంటికి వచ్చి భార్య, అత్త, మామలపై కత్తితో దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ముందుగా భార్యపై కత్తితో దాడి చేసిన భర్త.. అడ్డువచ్చిన అత్త, మామను సైతం కత్తితో దాడి చేసి గాయపర్చిన అల్లుడు, క్షతగాత్రులను ఎంజీఎం ఆసుపత్రికి తరలించిన స్థానికులు. భార్య పల్లవి (22), మామ బాబు (55) పరిస్థితి విషమం.. సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్న పోలీసులు..




# సామాన్య రైతులపై పోలీసుల అరాచకం

**సామాన్య రైతులను కట్టడి చేసే పద్ధతి ఇదేనా**
**అటవీ శాఖ భూములు అయితే రెవెన్యూ అధికారుల నివేదికలెక్కడ**
**సామాన్య రైతులు భూమిని సాగుచేస్తున్నరే తప్ప కబ్జాలు చేయడం లేదు**
**అసలు కబ్జాదారులని వదిలేసి సామాన్యుల వెంట పడుతున్న పోలీసులు**
**రైతులపై దాడులు చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది**
**కల్మషం లేని రైతులను కంటికి అద్దుకోవాలి గాని కసాయిలా దాడి చేస్తామనడం సిగ్గు చేటు**
**తాళ్లతో కట్టేసి బూటు కాళ్లతో తన్నుతూ రైతులపై దాడి చేసిన పోలీసులు**
**అటవీ భూములను సాగు చేస్తున్నారని దాడి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా జై భీమ్ న్యూస్**

భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలో రైతులు వారి తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేస్తున్న భూముల్లోకి గురువారం అటవీ అధికారులు జేసీబీలతో వెళ్లారు. ఇవి అటవీ శాఖ భూములని, ఇందులో సాగు చేయొద్దని బూతులు తిడుతూ రైతులను తాళ్లతో కట్టేసి, బూటు కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడి చేశారు. తాత ముత్తాతల నుంచి 11 మంది రైతులం 25 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నామని, ఈ విషయం అటవీ శాఖ అధికారులకు తెలిసి కూడా వచ్చి దాడి చేశారని, జిల్లా ఆటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి 150 మంది పోలీసులతో వచ్చి తమను బూటు కాళ్లతో తన్నుతూ, పిడిగుద్దులు గుద్దారని.. పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన మహిళా రైతులు తెలిపారు. కొండి శారద, పొదిళ్ల శ్రీను, పొదిల్లా రజిత అనే రైతులను తాళ్లతో కట్టేసి అధికారులు వారి వాహనాల్లో తీసుకువెళ్ళారు. వారి ఆచూకీ తెలిపి, గత నాలుగేండ్లుగా తమ దగ్గర డబ్బులు తీసుకుంటూనే, తమ కొడుకులపై కేసులు పెడతామంటూ బెదిరిస్తున్న అటవీ శాఖ అధికారులను సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనపై ప్రభుత్వ పెద్దలు, పోలీస్ ఉన్నతఅధికారులు సమగ్ర విచారణ చేపట్టి సామాన్య రైతులు, మహిళపై దాడికి పాల్పడిన పోలీస్ సిబ్బందిని శాఖాపరమైన చర్యలతో పాటు కఠిన చర్యలకు అర్హులను చేసి సామాన్య రైతులకు అండగా నిలవాలని పెదరైతులు కోరుతున్నారు. రైతులపై దాడులు చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటారా లేదంటే మెచ్చుకొని వదిలేస్తారా వేచి చూడాలి..



జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

## రెగ్యులరైజ్ చేయాలని విద్యా కమీషన్ చైర్మన్ కు వినతి



ఆకునూరి మురళికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వినతి పత్రం సమర్పించారు. కేయూ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘాల జాక్ నాయకులు. శుక్రవారం హైదరాబాద్ లోని విద్యా కమిషన్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో చైర్మన్, సభ్యులను కలిసి వినతి పత్రం అందించి కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరించాలని, సుమారు 30 సంవత్సరాల నుండి పని చేస్తూ రెగ్యులరైజ్ కాక ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని కోరగా చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాక్ నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, నాగుల శివప్రసాద్, రాయికంటి సురేష్ కుమార్, డాక్టర్ శాగంటి శ్రీనివాస్, కొడవటిగంటి దయాకర్, సంగాల రాజమౌళి, డాక్టర్ ఆకునూరి సూదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వన్ నేషన్ వన్ సబ్ స్క్రిప్షన్ ద్వార అందరికి అందుబాటులో పరిశోధన వనరులు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వన్ నేషన్ వన్ సబ్ స్క్రిప్షన్ ద్వార అందరికి అందుబాటులో పరిశోధన వనరులు అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు, విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంధాలయ మెంబెర్ ఇంచార్జ్, ఆచార్య సి.జే. శ్రీలత అధ్యక్షత సెనెట్ హాల్ లో ఉదయం వన్ నేషన్ వన్ సబ్స్క్రిప్షన్ అంశం పై నిర్వహించిన ఒక రోజు జాతీయ సదస్సు, ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొని విద్యార్థులు, పరిశోధకులు, లైబ్రరీ విభాగ బోధనా, బోధనేతర ఉద్యోగులు, ఇతరులను ఉద్దేశించి ప్రసంగించారు, ఆర్థిక పరమైన, వ్యవస్థా పరమైన, సమయపరమైన, విశ్లేషణ పరమైన, పరిశోదన అడ్డంకులు తొలగి, పరిశోధనలుకు, విజ్ఞాన సముపర్జునకు దోహద పడుతుంది అన్నారు, తక్కువ శ్రమ, ఖర్చుతో పరిశోధకులకు సెకండరీ డేటా లభ్యత ఉంటుంది అన్నారు, ఇంటర్ డిసిప్లినే పరిశోధన పెరుగుతుంది అన్నారు, భారత ప్రభుత్వ ప్రజాస్వామ్య నిర్ణయం విద్య, వైజ్ఞానిక, పరిశోధనలలో హర్షించదగ్గది అన్నారు, నాణ్యమైన పరిశోధన పెరుగుతుంది అన్నారు, బెంగళూర్ ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్ వర్క్ సంచాలకులు ఆచార్య దేవిక పి. మడాలి తన కీలక ఉపన్యాసంలో మాట్లాడుతూ గతం లో చాల విలువైన జర్నల్స్ కొద్ది మంది పరిశోధకులకు మాత్రమే అందుబాటులో ఉండేవి అన్నారు, వన్ నేషన్ వన్ సబ్స్క్రిప్షన్ ద్వార ఆక్సెస్ పెరిగింది అన్నారు, ఈ-రీసొర్క్ పెరిగిన నైపధ్యంలో దీని ఆవశ్యకత పెరిగింది అన్నారు, పరిశోధనలు కొత్త పుంతలు తొక్కుతాయి అన్నారు, 2024 నుంచి అందుబాటులోనికి వచ్చిన ఇంకా పరిశోధకులకు చేరాలి, భారత దేశం లోని అన్ని వ్యక్తిగత విభాగాలకు చెందినా ప్రముఖ ప్రచురుణ కర్తల నుంచి ఈ పరిశోధన జర్నల్స్ కు ప్రాదాన్యత అందించడం, దార్శనికత దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు, 2047 భారతదేశం అత్మనిర్భార్, వికిసిత భారత దీషగా అడుగులు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్ లు ఆచార్య టి. మనోహర్, ఆచార్య జి.హనుమంతు, ఆచార్య పి. అమరావేణి, ఆచార్య జి.సమ్మయ్య, ఆచార్య ఎం. శ్రీనివాస్ లు మాట్లాడారు, కన్వీనర్ డాక్టర్ ఎస్ సుజాత స్వాగతం పలుకగా, లైబ్రరీ అసిస్టెంట్ తేజావత్ జావేర్ వందన సమర్పణ గావించారు, సెమినార్ కన్వీనర్ డా బి రాధిక రాణి, ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య జి.షమిత, పి నిర్మల, ఇష్యాక్ ప్రభాకర్, వెంకట్ నర్సయ్య, నర్సయ్య, సుమలత, అశోక, పి. శ్రీనివాస్ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 52మంది పోలీసులను సర్వీసు నుండి తొలగించిన పంజాబ్

పంజాబ్ : పంజాబ్ లో 52 మంది పోలీసు అధికారులను సర్వీసు నుండి తొలగించారు. అవినీతి, దుష్ప్రవర్తన, నేర కార్యకలాపాలు, దీర్ఘకాలం గైర్హాజరు కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ చర్య తీసుకున్నట్లు పంజాబ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) గౌరవ్ యాదవ్ తెలిపారు. తొలగించిన పోలీసు అధికారులలో ఒక ఇన్‌స్పెక్టర్, ఐదుగురు అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్లు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు, వివిధ జిల్లాల నుండి 42 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. పంజాబ్ పోలీసులు 'అవినీతికి వ్యతిరేకంగా జీరో టాలరెన్స్' విధానానికి కట్టుబడి ఉన్నారని, అవినీతికి పాల్పడిన ఎవరైనా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడి ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ లొంగుబాటు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ గొత్తికోయ ఏరియా కమిటీ సభ్యురాలు, కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయణ రెడ్డి అలియాస్ కోసా ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ వంజెం శేషా ఆలియాస్ జెన్ని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయింది. ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ ఛత్తీస్ గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, పామెడ్ మండలం, రాసపల్లి గ్రామానికి చెందిన వంజెం క్రేషా తండ్రి హిడ్మా కూడా ప్రస్తుతం ఇతను జైలులోవున్నాడు) మావోయిస్టు పార్టీలో పనిచేసేవాడు. దీనితో కేషా కూడా బాల్యంలో చైతన్య నాట్య మండలి పనిచేయడంతో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులతో పరిచయాలు కావడంతో 2016లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టె కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరిన శేషా రెండు సంవత్సరాలు పాటు పున్నెం జోగ అధ్వర్యంలో చైతన్య నాట్యమండలిలో పనిచేసింది. ఇదే సంవత్సరం కేషాను పార్టీ నాయకత్వం అబుజ్మాడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కడారీ సత్యనారయణ రెడ్డికి ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమించింది. 2021 సంవత్సరంలో కేంద్ర మవోయిస్టు నాయకత్వం కేషాను గొత్తికొయ ఏరియా కమిటీ సభ్యురాలిగా నియమించడం జరిగింది. 2022 డిసెంబర్ వరకు ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా పనిచేసి కేషా మరో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు రమేష్ను(ప్రస్తుతం మహరాష్ట్ర జైలులో వున్నాడు) వివాహం చేసుకోని ఉత్తర బస్తర్ డివిజన్లో కొద్ది కాలం పనిచేసింది. అనంతరం 2024 ఎప్రిల్ మాసంలో తిరిగి కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయన రెడ్డి ఆలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ బాధ్యతలు చేపట్టింది.





**పాల్పడిన నేరాల వివరాలు..**

పార్టీలో పనిచేసిన సమయంలో కొహిలబేడా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు పార్టీ సభ్యులతో కల్పి పోలీసులపై కాల్పులు జరపడంతో ఒక పోలీస్ అధికారి మరణించగా మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయబడిన సంఘటనతో పాటు, అబుజ్మడ్లో ప్రాంతంలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో ఒక పోలీస్ అధికారి మరణించాడు. ఈ రెండు సంఘటనల్లో వనజం కేషే నిందితురాలు.

**లొంగుబాటుకు గల కారణాలు..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు అందిస్తున్న పునరావాస పథకాలకు అకర్షితులుకావడంతో పాటు, ప్రధానంగా తాను సురక్షితంగా లొంగుబాటు అయ్యేందుకు పూర్తి సహయ సహకారాలు అందిస్తామని వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఇచ్చిన వాగ్దానంతో పాటు ప్రస్తుతం మావోయిస్టు పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడం, ఆరోగ్యం కుడా సహకరించక పోవడంతో శేషా లొంగిపోయిందని. పోలీసుల ఎదుట లొంగిపోయిన వంజెం కేషాపై 4లక్షల రూపాయల ప్రభుత్వ రివార్డు వున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివితే ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువొచ్చు

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**
**వరంగల్ ఎన్ఐటి విద్యాసంస్థను సందర్శించిన పీఎంశ్రీ విద్యార్థులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని చదివినట్లయితే దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదివే అవకాశం లభిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం వరంగల్ ఎన్ఐటిని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాఠశాల జంటీకరణ(ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్)లో భాగంగా సందర్శించారు. ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థ అయిన వరంగల్ ఎన్ఐటిలోని సాంకేతిక, సాంకేతికేతర విభాగాలు, వివిధ ప్రాజెక్టులను పీఎం శ్రీ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు సందర్శించి వాటిని గురించిన వివరాలను ఎన్ఐటి ప్రొఫెసర్లతో పాటు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఐటి లోని ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో 9, 10, ఇంటర్మీడియట్ విద్య అనేది జీవితంలో ఎంతో ముఖ్యమైనదని, ఆ మూడు సంవత్సరాలు కష్టపడి చదివినట్లయితే ఎన్ఐటి లాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువొచ్చన్నారు. ఆ మూడు సంవత్సరాల పాటు కష్టపడి చదివినట్లయితే జీవితంలో ఉన్నత స్థానానికి చేరతారని అన్నారు. వరంగల్ ఎన్ఐటి లాంటి విద్యాసంస్థల్లో చదవాలని ఉంటే జేఈఈ మెయిన్స్ రాయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఇంజనీరింగ్ మెడిసిన్ విద్యలో అభ్యసించేందుకు జేఈఈ, నీట్ లో మెరుగైన ర్యాంకులను సాధించాలన్నారు. దేశంలో అనేక ప్రతిష్టాత్మక ప్రభుత్వ ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి విద్యాసంస్థలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాగా చదివి వాటిల్లో సీట్లు సాధించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులకు పట్టణాలలోని విద్యా సంస్థలకు చెందిన విద్యార్థుల మాదిరిగా వారి భావి జీవితాన్ని రూపుదిద్దుకుంటారని ఉద్దేశంతో పీఎం శ్రీ లో భాగంగా వరంగల్ ఎన్ఐటి ని సందర్శించే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎంతగానో వెచ్చిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులకు ఎన్ఐటిని సందర్శించేలా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. అంతకుముందు వరంగల్ ఎన్ఐటీని సందర్శించి వేటిని గురించి తెలుసుకున్నారని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుకు విద్యార్థులు స్పందిస్తూ ఎన్ఐటి విద్యాసంస్థల సందర్శించడం ద్వారా సాంకేతిక, విజ్ఞాన విషయాలను తెలుసుకున్నట్లు చెప్పారు. ఈ విద్యా సంస్థను సందర్శించడం ద్వారా భవిష్యత్తులో తాము కూడా ఇలాంటి విద్యాసంస్థలో చేరడానికి స్ఫూర్తిని కలిగించిందన్నారు. విద్యాసంస్థల్లో చదివేందుకు తాము తప్పకుండా కష్టపడి చదువుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటి స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాసాచార్య, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ అన్వేష్, విద్యాశాఖ అధికారులతో పాటు సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

**ఆర్డీ మహిళా జూనియర్ కాలేజీలో 25 మంది మహిళా విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కిషన్ పుర లో ఉన్న ఆర్ డీ మహిళా జూనియర్ కాలేజీలో 25 మంది మహిళా విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ అయింది. ఈ విషయం శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం మధ్యాహ్నం కాలేజీ హాస్టల్లో తిన్న ఆహారం వికటించినట్టు తెలిసింది. ఈ విషయాన్ని గ్రహించిన ఆర్డీ మహిళా జూనియర్ కాలేజీ యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా వైద్యం కోసం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. వైద్యం అనంతరం కాలేజీ యాజమాన్యం ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ అమ్మాయికి ఫివర్ వచ్చింది, వచ్చి తీసుకెళ్లండి అని సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కొంత మంది వచ్చి తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. అనంతరం ఇంటికి వెళ్లిన విద్యార్థినిలు కడుపు నొప్పితో బాధపడుతుండగా అసలు విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వెంటనే వైద్య చికిత్స కోసం హనుమకొండలోని ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు విద్యార్థినుల బంధువులు తెలిపారు. ప్రస్తుతం ఫుడ్ పాయిజన్ అయిన కాలేజీ హాస్టల్ నుండి ఆర్డీ మహిళా జూనియర్ కాలేజీలో ఉన్నటువంటి విద్యార్థులు అందరినీ కాలేజీకి సంబంధించిన మరో క్యాంపస్ కి తరలించారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులు కొంత మంది ఇంటికి వెళ్లకపోవడంతో శుక్రవారం కూడా కాలేజీ యాజమాన్యం ఫోన్ చేసి మీ పిల్లలను తీసుకెళ్లండి అంటూ సమాచారం ఇచ్చినట్లు పలువురు విద్యార్థినిలు తెలిపారు.

# ప్రభుత్వ భూమిని రక్షించండి

**లేదంటే ధర్నాలకు రాస్తారోకోలు సైతం సిద్ధం**
**ప్రభుత్వం దిగి వచ్చేవరకు అగ్ని మా పోరాటం**
**అక్రమార్కులకు అండగా రెవెన్యూ అధికారులు**
**లబోదిబో మంటున్న ఎల్లాపూర్ గ్రామప్రజలు**
**గ్రామప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు, కులసంఘాలు కలిసి ముక్తకంటంతో ఎంఆర్ఓ, జిల్లా కలెక్టర్ లకు వినతి పత్రం అందజేత**
**ఇంచార్జి తహసిల్దార్ కి వివరాలను వెల్లడిస్తున్న నేదునూరి సునిల్, మోతే లింగారెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కొన్ని దశాబ్దాల క్రితం ఎల్లాపూర్ గ్రామా శివారు సర్వే నంబర్ 246లో సుమారు 12 ఎకరాల భూమి, 316 లో సుమారు 2.15 ఎకరాల భూమి గ్రామఅవసరాల కొరకు గ్రామపంచాయితీకి దానం లేదా ఖరీదు చేశారు. 246లో ఇట్టి స్థలంలో 1973 ఆనాటి కేంద్ర మంత్రి అయినా సుబ్రహ్మణ్యం చేపల సీడ్ అభివృద్ధి కొరకు ఇందులో నుండి 2 .06 ఎకరాల భూమిని చేపల వేసుకోవడానికి ఇచ్చారు. 316లో 2.30 గుంటల భూమిని అంగడి కోసం కేటాయించడం జరిగింది. అందులో 1988వ సంవత్సరంలో అప్పుడు ఉన్నటువంటి మాజీ సర్పంచ్ గోలి రామకృష్ణ రెడ్డి అప్పటి మినిష్టర్ అయినా రంగారావు సహకారంతో పశువుల దవాఖాన కోసం కొంత భూమిని కేటాయించారు. అందులో పశువుల దవాఖాన నిర్మించారు. అందులో గ్రామస్థుల అవసరాలకోసం అంగడి బావి మంచినీటి బావి కూడా ప్రభుత్వం వారు తవ్వించడం జరిగింది. అప్పటి మినిష్టర్ ఎల్లపూర్ గ్రామంలోని విద్యార్థులు పక్క గ్రామం అయినా హాసన్ పర్తికి నడుచుకుంటూ వెళ్లి పై చదువులు చదువుకుంటున్నారని, గ్రహించి ప్రాథమిక పాఠశాలను ఉన్నత పాఠశాలను చేయుటకు ఆట స్థలం ఉంటేనే ఉన్నత పాఠశాల మంజూరు జరుగుతుందని తెలిపితే అంగడి భూమిలో నుండి సుమారు ఒక ఎకరం భూమి ఉన్నత పరాశల ఆటస్థలానికి కేటాయించారు అందుకు గాని మా గ్రామానికి ఉన్నత పాఠశాల మంజురు జరిగింది. పైన తెలిపిన అన్ని కార్యక్రమాలకు గ్రామా పంచాయితీ తీర్మానాలు జత చేయడమైనది. కాలక్రమేణా ధరణి రావడం తో దాన దాతల పేర్లు ధరణిలో రావడంతో భూ కబ్జాదారుల కండ్లు అట్టి ప్రభుత్వ భూములమీద పడినవని, వారికీ ఉన్న పలుకుబడి ఉపయోగించి అధికారులతో కలిసి అట్టి భూములకు ధరణి బుక్కులు మంజూరు చేయడం, అట్టి భూములను నాలా కన్వర్షన్ కూడా చేయడమైనది ప్లాట్ లు కూడా చేసి రిజిస్ట్రేషన్ లు చేస్తున్నారు. కావున గ్రామా అవసరమైన ప్రభుత్వ భూములు కబ్జాదారుల నుండి రక్షించి ప్రభుత్వ అవసరాలకోసం వాడుకోవాలని, అక్రమంగా వారు చేసుకున్న రిజిస్ట్రేషన్ రద్దుచేసి ఇలాంటివారిపై చట్టరీత్య చర్యలు తీసుకోని ప్రభుత్వ భూములు కాపాడాలని మనవి అట్టి భూములని ప్రభుత్వ స్థలాలుగా గుర్తించాలని లేదంటే గ్రామప్రజలు, కులసంఘాలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ కార్పొరేటర్ ధర్నాలకు సైతం సిద్ధం అని, ప్రభుత్వం దిగి వచ్చి ఎల్లపూర్ గ్రామానికి న్యాయం చేసేవరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.





# విద్యార్థి దశ నుంచే ఎబివిపిలో చురుకుగా రేఖాగుప్తా

- **రెండుసార్లు ఓడినా..మూడోసారి గెలుపు..సిఎంగా ఛాన్స్**
- **అఫిడవిట్‌లో స్థిరచరాస్థులు 5కోట్లుగా చూపిన రేఖాగుప్తా**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

షాలిమర్ బాగ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తా ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాకు ఢిల్లీ సీఎం సీటు దక్కడంతో ఆమెకు బీజేపీ అధిష్టానం ప్రాధాన్యం ఇవ్వడంలో అనేక కారణాలు ఉన్నాయి. ఆమె విద్యార్థి దశ నుంచే ఎబివిపిలో చురుకుగా ఉండడం కూడా కారణం. అలాగే ఎన్నికల అఫిడవిట్‌లో రేఖా గుప్తా ప్రస్తావించిన అంశాలు ప్రస్తుతం నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రేఖా గుప్తా చేతిలో నగదు 6 లక్షల 92 వేల 50 రూపాయలుగా ప్రకటించారు. ఆమె భర్త మనీష్ గుప్తా చేతిలో నగదు 97 లక్షల 33 వేల 570 రూపాయలు. ఆమె పేరు మీద ఉన్న స్థిరాస్తులు 2 కోట్ల 3 లక్షలు. చరాస్తులు కోటీ 25 లక్షలు. రేఖా గుప్తా భర్త మనీష్ గుప్తా స్థిరాస్తులు కోటీ 14 లక్షలు. చరాస్తులు 30 లక్షలు. మొత్తంగా తన కుటుంబ స్థిరాస్తి, చరాస్తుల విలువ రూ.5 కోట్ల 3 లక్షలుగా ఢిల్లీకి కాబోయే ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రకటించారు. రేఖా గుప్తా వృత్తిరీత్యా అడ్వకెట్. ఆమె భర్త మనీష్ గుప్తాకు కూడా సంఘంలో పేరుప్రతిష్టలు, పరపతి ఉన్నాయి. మనీష్ గుప్తా కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెన్సీ అసోసియేట్.. దీంతో పాటు ఆయనకు వ్యాపార సంస్థలు కూడా ఉన్నాయి. రేఖా గుప్తాకు ఇద్దరు సంతానం. కొడుకు పేరు నికుంజ్ గుప్తా. ప్రస్తుతం చదువుకుంటున్నాడు. కూతురి పేరు హర్షితా గుప్తా. తండ్రి వ్యాపారాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. రేఖా గుప్తా హర్యానాలోని జింద్ జిల్లాలోని నందగఢ్ గ్రామంలో 1974 జూలై 19 జన్మించారు. ఆమె తండ్రి బ్యాంకు అధికారిగా పనిచేశారు. రేఖా గుప్తా రెండేండ్ల వయసు ఉండగా 1976లో వారి కుటుంబం ఢిల్లీకి వలస వచ్చింది. ఢిల్లీ యూనివర్సిటీలో చదివేటప్పుడే రేఖా గుప్తా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో చేరారు. 2004 నుంచి 2006 వరకు భారతీయ జనతా యువ మోర్చా లో చేరి ఢిల్లీ యూనిట్‌లో కార్యదర్శిగా పనిచేసి జాతీయ కార్యదర్శిగా నియమితులయ్యారు. 2007లో కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 2009 వరకు ఎమ్ సీడీలో మహిళా సంక్షేమం, శిశు అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలిగా పనిచేశారు. ఢిల్లీ బీజేపీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, పార్టీ జాతీయ కార్యనిర్వాహక సభ్యురాలు సహా అనేక కీలక పదవులను నిర్వహించారు. 2015, 2020లో ఢిల్లీ ఎన్నికలలో షాలిమార్ బాగ్ స్థానానికి పోటీ చేశారు. కానీ రెండు సార్లు ఆప్ అభ్యర్థి బందన కుమారి చేతిలో ఓడిపోయారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ మళ్లీ షాలిమార్ బాగ్ నుంచి పోటీ చేశారు. ఆప్ అభ్యర్థి బందన కుమారిని 29 వేల ఓట్ల తేడాతో ఓడించి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

# ప్రజల కోసం అసెంబ్లీకి పోతారా లేదా

- **ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తారా లేదా**
- **ప్రజలు ఎన్నుకున్నది ఇంట్‌ఓ కూర్చోవడానికి కాదు**
- **వైసిపికి సవాల్ విసిరిన పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల**

**విజయవాడ,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

అసెంబ్లీకి వెళ్లే అంశంపై వైసీపీ పాలసీ ఏంటో చెప్పాలని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజల పక్షాన పోరాడుతారా లేదా చెప్పాలన్నారు. వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వెళ్లకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంట్లో కూర్చొని ప్రెస్ మీట్‌లు పెట్టడానికి కాదు ప్రజలు మీకు ఓట్లు వేసిందని విమర్శించారు. దమ్ముంటే తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. వైసీపీ నేత బొత్స సత్యనారాయణపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు ఖాళీగా ఉన్నది ఎవరో, రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్నది ఎవరో రాష్ట్ర ప్రజానీకానికి తెలుసని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వైసీపీపై వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. బొత్స సత్యనారాయణ మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుందని ఆక్షేపించారు. నమ్మి అధికారం ఇస్తే ఖాళీగా ఉన్నదెవరో తెలుసునని విమర్శించారు. ఐదేళ్లలో ఎలాంటి పని చేయకుండా రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా దోచుకుతిన్నారని ఆరోపించారు. ఐదేళ్లు కుంభకర్ణుడి లెక్క నిద్ర పోయారని ఎద్దేవా చేశారు. అధికారం అనుభవిస్తూ ఖాళీగా కూర్చున్నారని మండిపడ్డారు. పార్టీ పాలసీకి, తండ్రి ఆశయాలకు విరుద్ధంగా బీజేపీకి దత్తపుత్రుడిగా మారారని విమర్శించారు. ప్రజల సంపదను ప్యాలెస్‌కు మళ్లించుకున్నారని విమర్శించారు. ఐదేళ్లు ఖాళీగా ఉండి ఎన్నికల ముందు సిద్ధం అంటూ బయటకు వచ్చారని తెలిపారు. ఐదేళ్లు పని చేయకుండా ఖాళీగా ఉన్నారని తెలిసి ప్రజలు మిమ్మల్ని పనికి రాకుండా చేశారని మండిపడ్డారు. 151 సీట్ల నుంచి వైసీపీని 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశారని.. అయినా కూడా మీ వైఖరీలో మార్పు రావడం లేదని విమర్శించారు. చివరకు ప్రతిపక్ష హోదా లేకుండా ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. మిర్చి రైతుల కష్టాలపై వైసీపీ కంటే ముందుగానే కూటమి ప్రభుత్వాన్ని తాము ప్రశ్నించామని తెలిపారు. రేట్ల హెచ్చుతగ్గులపై రైతు నష్టపోకుండా రూ.5వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టాలని డిమాండ్ చేశామని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు తీసుకురావాలని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశామని అన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా పెట్టుబడి సహాయం రూ.20 వేలను వెంటనే అమలు చేయాలని తాము డిమాండ్ చేశామన్నారు. ప్రతి నెల కూటమి హామీలపై ఏపీ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామని గుర్తుచేశారు. అసెంబ్లీలో అడిగే అవకాశం కాంగ్రెస్ పార్టీకి లేదు కాబట్టి.. 11 సీట్లతో అసెంబ్లీకి వెళ్లే అవకాశం మీకుంది కాబట్టి.. వైసీపీని శాసన సభకు వెళ్లాలని డిమాండ్ చేశామన్నారు. రైతుల పట్ల కూటమి నిర్లక్ష్యాన్ని సభ వేదికగా ఎండగట్టాలని వైసీపీని అడిగామని అన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూనే, వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వెళ్లాలని కోరితే.. ప్రజల పక్షాన నిలబడాలని అడిగితే.. వ్యక్తిగత అజెండా అంటూ వైసీపీ నేతలు భుజాలు తడుముకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రజలకు సమాధానం చెప్పకుండా దాటవేయడం మీ అవివేకానికి నిదర్శనమని ఆక్షేపించారు. మళ్లీ మళ్లీ వైసీపీని అడుగుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

# ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం

- **ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్‌కు ఆదేశం**
- **టిబి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్న కలెక్టర్**

**విజయవాడ,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన వీరుళ్లపాడు మండలం, గూడెం మాధవరం ఫీల్డ్ అసిస్టెంట్ మన్నే సుధీర్ సస్పెన్షన్‌కు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలిచ్చారు. గ్రామంలో వేతనదారులకు పనులు కల్పించడంలోనూ సగటు వేతనం విషయంలో జిల్లాలోనే అట్టడుగు స్థానంలో నిలిచినందున చర్యలు తీసుకున్నారు. అలాగే ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విధులకు, సమావేశాలకు హాజరుకానందున క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెన్షన్ ఆదేశాలిచ్చారు. ఈ విషయమై సుధీర్‌కు నోటీసులు కూడా జారీఅయ్యాయి. ఇదిలావుంటే జిల్లాలో క్షయను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కలిసికట్టుగా అడుగేయాల్సిన అవసరముందని.. ఈ దిశగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్‌టీఈపీ కింద చేపడుతున్న టీబీ నియంత్రణ కార్యక్రమాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స, ఉచిత మందుల పంపిణీ, నిక్షయ్ పోషణ్ యోజన తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో టీబీ నిర్మూలన కూడా ప్రధానమైందని, ముఖ్యంగా వల్నరబుల్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 2018లో ఏర్పడిన జిల్లాస్థాయి టీబీ ఫోరం కమిటీ ఏడాదికి రెండుసార్లు సమావేశ మవుతోందని.. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 10 టీబీ యూనిట్ల ద్వారా ఎన్‌టీఈపీ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. క్షయను తొలిదశలోనే గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం అందించేందుకు వీలుంటుందని, ఈ నేపథ్యంలో స్క్రీనింగ్‌కు చర్యలు తీసుకోవడంతో పాటు వ్యాధి ఒకరినుంచి మరొకరికి వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. టీబీ ఛాంపియన్ల సహకారంతోనూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోగికి చికిత్స సమయంలో నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా ప్రతినెలా రూ. వెయ్యి డీబీటీ ద్వారా అందించడం జరుగుతోందని.. ఇలాంటి ప్రభుత్వ మద్దతుతో పాటు మిగిలిన వారుకూడా నిక్షయ్ మిత్రలుగా ముందుకొచ్చి రోగులకు పోషకాహార బాస్కెట్లు అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయన్నారు. ప్రైవేటు ప్రాక్టీషనర్లు, ల్యాబ్స్, కెమిస్ట్లు తదితరులు టీబీ కేసులపై ప్రభుత్వానికి సమాచారమిచ్చేలా పటిష్ట పర్యవేక్షణ అవసరమన్నారు. నియంత్రణలో వినూత్న చర్యలు చేపట్టే దిశగా స్థానిక సంస్థలను ప్రోత్సహించేందుకు టీబీ ముక్త్ పంచాయతీ కార్యక్రమాన్ని కూడా అమలుచేయడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈకార్యక్రమంలో భాగంగా గుణదలకు చెందిన ఓ టీబీ ఛాంపియన్ వ్యాధిని జయించిన ఉదంతాన్ని వివరించారు.

# ప్రజాస్వామ్యాన్ని పక్కదారి పట్టించొద్దు

మొదటి పేజీ తరువాయి

తలంపును విడమరచకపోతే ప్రజలు క్షమించరన్నారు.ప్రతి నాయకుడు ప్రజలకు నిజాయితీగా ఆత్మ సాక్షిగా సేవ చేయగలిగినప్పుడే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లుగా భావించాలన్నారు.అధికారాన్ని అంధకారంలోనికి నెట్టివేయడానికి చాలా చోట్ల కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వేతరపార్టీలు పాటుపడుతున్న రాజకీయ కుట్రలపై ప్రభుత్వాలు జాగ్రత్తలు వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఆయా పార్టీల ప్రభుత్వాలు కఠినమైన సంస్థలను నిర్మించి ప్రజా హక్కులను,ప్రజాస్వామ్య హక్కులను,ప్రభుత్వ విలువలను, కాపాడడానికి శతవిధాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తాయన్నారు.వాటిని ఆటంకపరచడానికి పూర్తిస్థాయిలో అదృశ్య శక్తులు, ఆకతాయి శక్తులు,రాజకీయ శక్తులు,ప్రజా వ్యతిరేక శక్తులు, ప్రతిపక్ష పార్టీల శక్తులు, న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నామంటూ ప్రభుత్వాలపై విషంకక్కడాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు స్వేచ్ఛనిచ్చినంత సులువుగా ప్రభుత్వాలు అన్ని రంగాలకు స్వేచ్ఛనివ్వడం వల్ల దానిని ఎక్కువ శాతం దుర్వినియోగానికి వాడకంలో ఉపయోగిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేని వ్యక్తులే ప్రజాస్వామ్యాన్ని అపహ్యాపరుస్తూ చక్కగా నడుస్తున్న ప్రభుత్వ పరిపాలనలను చదరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రజలకు విలువనిస్తూ పరిపాలన చేయడాన్ని ప్రజాస్వామ్య రక్షణగా భావించాలన్నారు.అధికారం అడ్డం పెట్టుకొని అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతుండడం దేనికి సూచనో ప్రజా నాయకులు ప్రభుత్వాలకు, ప్రజలకు సమాధానం ఇవ్వాలన్నారు.అచ్చొచ్చిన ఆంబోతుల్లా ప్రజలపై చలామణి కొనసాగించిన అవినీతిపరులు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకు తిన్నారన్నారు.ప్రజా సొమ్మును దుర్వినియోగపరుస్తూ ప్రజలకు అందనంత మేరకు అప్పుల భారాన్ని పెంచి దేశ రాజకీయాలను రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తున్నామని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తగునా అన్నారు. భారతదేశంలో ఎక్కువగా అవలంబించబడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు విఘాతం కలిగించే కార్యక్రమాలను ప్రజాస్వామ్యానికి రక్షణగా అనువదించడంలో రాజకీయ నాయకులు ఆరితేరిపోయారన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే పెట్టి పుట్టాలన్నారు.రాజ్యాంగాన్ని రక్షించడానికి రాహుల్ గాంధీ పడుతున్న ప్రయాస వెలకట్టలేనిదన్నారు.ఎస్సీ కుల వర్గీకరణ పట్ల తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చూపిన అత్యంత ప్రజాదారణ పట్ల ప్రజలకు గౌరవ మర్యాదలు పెరిగాయన్నారు.ప్రజాస్వామ్యం రక్షించబడాలంటే ప్రభుత్వాలు,ప్రభుత్వ నాయకులు ప్రజల పట్ల పరిపాలిస్తున్న పని విధానాలను పట్టి ఆధారపడి ఉంటుందన్నారు. జై భీమ్ పత్రిక ప్రదర్శిస్తున్న ప్రజాస్వామ్య రక్షణ విధానాన్ని ధైర్యంగా నిజాయితీగా కొనసాగిస్తున్న నీతి నియమాలను ప్రజాస్వామ్య కోణంలో పరీక్షిస్తున్న వాళ్లంతా ప్రజలకు మేలు చేకూర్చబడే విధంగా ప్రయత్నాలు చేయాలన్నారు.అందరం ఐకమత్యంగా ప్రజాస్వామ్య విలువలను రక్షించుకోవడం కోసం పాటుపడాలన్నారు.ప్రభుత్వాలదే బాధ్యతని తమకేమి సంబంధం లేదంటూ అధికారులు ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోలేకపోవడం పొరపాటుగా భావించాలన్నారు. దేశాన్ని రక్షించుకుంటూ రాష్ట్రాలను రక్షించుకుంటూ ప్రజలకు మేలు చేయడం ప్రజాస్వామ్యంలో ఎనలేని గౌరవం అన్నారు. నీతిని అభినందిస్తూ రక్షణను పెంపొందిస్తూ ప్రజలకు మేలు చేకూర్చడం ప్రజాస్వామ్యం ముఖ్య ఉద్దేశం అన్నారు.వలస రాజకీయాలు పెరిగిపోతున్న నేటి దినాల్లో ప్రజాస్వామ్యానికి రక్షణ దొరకాలంటే ప్రజాస్వామ్యం ద్వారా ఎన్నుకోబడిన ఏ నాయకుడైనా రాజకీయ పార్టీలు మారొద్దన్నారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడంలో దాగివున్న గొప్పతనం మరెందులో దొరకదని దానిని పసిగట్టి,వెదికి రక్షించుకొని పదికాలాలపాటు ప్రజలకు మేలుగా,అండగా నిలబడే విధంగా చూసుకోవాలన్నారు.

## అమెరికా ఏకపక్ష టారిఫ్‌లతో తీవ్ర పర్యవసానాలు

బీజింగ్ : అమెరికా ఏకపక్షంగా విధించిన టారిఫ్‌లపై ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ)లో చైనా రాయబారి లీ చెంగ్‌గాంగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ టారిఫ్‌లు ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలకు కారణమవుతాయని, ప్రమాదకరమైన ప్రభావాలు వుంటాయని ఆయన పేర్కొన్నారు. కొత్త ఏడాదిలో మొదటిసారిగా జరిగిన డబ్ల్యుటిఓ జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తక్షణమే ఈ చర్యలను విరమించాలని ఆయన అమెరికాకు విజ్ఞప్తి చేశారు. నిబంధనల ఆధారిత బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను పరిరక్షించేందుకు అర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పక్షాలను ఆయన సమావేశంలో కోరారు. అమెరికా ఏకపక్షంగా విధించిన ఈ టారిఫ్‌లు చైనా, ఇతర వాణిజ్య భాగస్వామ్య దేశాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా టారిఫ్ ప్రకంపనలు కలుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు డబ్ల్యుటిఓ నిబంధనలను దారుణంగా ఉల్లంఘిస్తున్నాయని. ఆర్థిక అనిశ్చితిని ఎత్తిచూపుతున్నాయని, అంతర్జాతీయ వాణిజ్యానికి అంతరాయం కలిగిస్తున్నాయని లీ పేర్కొన్నారు. చివరకు నిబంధనలపై నిర్మితమైన బహుళపక్ష వాణిజ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తున్నాయన్నారు. ఇటువంటి చర్యలను చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అమెరికా కూడా తన వైఖరిని సరిదిద్దుకోవాలని సూచించారు. ఇయు, కెనడా, బ్రెజిల్, రష్యాలతో సహా 30కి పైగా డబ్ల్యుటిఓ దేశాలు అమెరికా ఏకపక్ష వైఖరినిపై తీవ్ర ఆందోళనలు వెలిబుచ్చాయి. అధికార రాజకీయాల శకానికి, ఆటవిక న్యాయానికి మళ్ళే పరిస్థితులను నివారించాలని అంతర్జాతీయ సమాజానికి కెనడా, న్యూజీలాండ్, సింగపూర్‌లు విజ్ఞప్తి చేశాయి. డబ్ల్యుటిఓను ఒక వేదికగా ఉపయోగించుకుని చర్చలు జరపాలని డబ్ల్యుటిఓ డైరెక్టర్ జనరల్ ఎన్‌గొజి ఒకొంజో ఇవీలా సభ్య దేశాలను కోరారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రస్తుత వాణిజ్య ఉద్రిక్తతలకు దోహదపడే అంశాలపై కూడా మాట్లాడుకోవాలని ఆమె కోరారు. ప్రస్తుతం నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో మనందరం ప్రశాంతతను పాటిస్తూ, చర్చలకు ద్వారాలు తెరిచి వుంచాలని ఆమె సూచించారు.

## బైడెన్ రూ.182 కోట్లు.. భారత్‌లో ఎవర్నో గెలిపించాలనుకున్నారు

భారత్‌లో ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అందించే నిధులతో, ఏకంగా ఆ దేశ ప్రభుత్వాన్ని మార్చేందుకు మాజీ దేశాధ్యక్షుడు జో బైడెన్ యత్నించారని ట్రంప్ ఆరోపించారు. "భారత్‌లో ఓటింగ్ శాతాన్ని పెంచాలనే తాపత్రయం మనకు ఎందుకు ? అందుకోసం మా దేశం(అమెరికా) రూ.182 కోట్లను ఎందుకు ఖర్చు పెట్టాలి ? బహుశా భారత దేశంలో మరెవర్నో గెలిపించేందుకు ఆ డబ్బును బైడెన్ సర్కారు ఖర్చు చేసి ఉండొచ్చు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వానికి తప్పకుండా తెలియజేయాలి" అని డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికాలోని మియామీలో జరిగిన ఓ సదస్సులో ఆయన ఈ కామెంట్స్ చేశారు. భారత్‌లో ప్రతీసారి ఎన్నికల సమయంలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు రూ.182 కోట్లను అమెరికా ప్రభుత్వం కేటాయిస్తోంది.

# ఇన్నోవా ఎలక్ట్రిక్ కారు వచ్చేస్తోంది..

### జకార్తాలో నయా మోడల్ ప్రదర్శన

ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. అన్నికంపెనీలు ఆ విభాగంలో కార్లను తయారు చేసి, మార్కెట్ లో దూసుకుపోతున్నాయి. కానీ టయోటా ఈ విషయంలో వెనుకబడింది. ఈ నేపథ్యంలో ఆ లోటును భర్తీ చేసుకునేందుకు ఇన్నోవా ఎలక్ట్రిక్ కారుతో ముందుకు వచ్చింది. దీని తర్వాత మరిన్ని కార్లు విడుదల చేస్తుందని సమాచారం. ఇన్నోవా ఎంపీవీ పూర్తి ఎలక్ట్రిక్ వెర్షన్ అయిన టయోటా కిజాంగ్ ఇన్నోవా బీఈవీ కాన్సెప్ట్ ను జకార్తాలో ప్రదర్శించారు. ఇన్నోవా ఎలక్ట్రిక్ కారులో 59.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీని ఏర్పాటు చేశారు. దీని నుంచి 700 ఎన్ఎం గరిష్ట టార్కు విడుదల చేసే 180 హెచ్ పీ ఎలక్ట్రిక్ మోటారు అమర్చారు. ఏసీ టైప్ 2, డీసీ సీసీఎస్ 2 చార్జింగ్ కు బ్యాటరీ మద్దతు ఇస్తుంది. అయితే కారు ఎన్ని కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందో, ఎన్ని గంటలకు బ్యాటరీ ఫుల్ చార్జింగ్ అవుతుందో స్పష్టంగా తెలియలేదు. పాత ఇన్నోవా కారు మాదిరిగానే కొత్త ఎలక్ట్రిక్ కారు కనిపిస్తుంది. రెండింటికి పెద్దగా తేడా లేదు. కానీ ముందు గ్రిల్ స్థానంలో ఒకే ప్యానెల్ పై ఎల్ఈడీ స్ట్రిప్ ను ఏర్పాటు చేశారు. అప్ డేట్ చేసిన ఎల్ఈడీ డీఆర్ఎల్ లు, హెడ్ లైట్ యూనిట్లతో క్లోజ్డ్ గ్రిల్ అమర్చారు. ఎలక్ట్రిక్ కారు అని గుర్తించడానికి వీలుగా రెండు చివర్లలో బీఈవీ బ్యాడ్జింగ్ చేశారు. దీనిలోని 16 అల్లాయ్ వీల్స్ తో బయట నుంచి కారు చాలా అద్భుతంగా కనిపిస్తోంది. డోర్ హ్యాండిల్స్ పై క్రోమ్ గార్నిష్, కారు బ్యాక్ సైడ్ ఎల్ఈడీ టెయిల్ లైట్లు, ఎల్ఈడీ లైట్ స్ట్రిప్ ఆకట్టుకుంటున్నాయి. ఇంటీరియల్ ను



కూడా అత్యంత ఆకర్షణీయంగా రూపొందించారు. యాంబియంట్ లైటింగ్, బటన్లతో కూడిన లెదర్ స్టీరింగ్ వీల్, వైర్ లెస్ ఫోన్ చార్జర్, టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, డ్యూయల్ టోన్ ఇంటీరియర్, మధ్యలో కెప్టెన్ సీట్లు ఏర్పాటు చేశారు. మంచి ఆధునాతన ఫీచర్లతో పాటు లగేజీ పెట్టుకోవడానికి విశాలమైన స్థలం ఉండేలా ఏర్పాటు చేశారు. ఇన్నోవా ఎలక్ట్రిక్ కారును తొలుత ఇండోనేషయాలో విడుదల చేసే అవకాశం ఉంది. మన దేశంలో ఎప్పుడు విడుదల చేస్తారనే దానిపై స్పష్టత లేదు. కానీ మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో ఇక్కడకు త్వరగా వచ్చేస్తుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా ఆసియా మార్కెట్ లో ఇన్నోవా కారుకు విపరీతమైన డిమాండ్ ఉంది. మన దేశంలో ఐసీఈ వెర్షన్ లో ఇన్నోవా హైక్రాస్, ఇన్నోవా క్రిస్టా అనే వేరియంట్లలో విక్రయాలు జరుగుతున్నాయి.

# టెస్లా కార్ల ఎంట్రీకి గ్రీన్ సిగ్నల్..

### ఏప్రిల్ నుంచి విక్రయాలు షురూ..!



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎలోన్ మస్క్ తో ఆయన సమావేశమయ్యారు. అనంతరం టెస్లా కంపెనీ ముంబై, పూణే కేంద్రాలుగా ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. టెస్లా కంపెనీ కార్ల అమ్మకాలు మన దేశంలో ముందుగా మొదలవుతాయి. దీని కోసం ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన ఆ కంపెనీ కార్లను దిగుమతి చేసుకుంటారు. అనంతరం స్థానికంగా కార్ల తయారీని ప్రారంభిస్తారు. అయితే చైనా నుంచి టెస్లా కార్లను దిగుమతి చేసుకునే విషయంపై మన దేశం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో జర్మనీ నుంచి ఆ కార్లను దిగుమతి చేసుకునే అవకాశం కనిపిస్తోంది. భారత ప్రభుత్వం 2024లో కొత్త ఎలక్ట్రిక్ వాహనాల విధానాన్ని ప్రకటించింది. దాని కింద వివిధ రకాల పన్ను ప్రయోజనాలను కల్పిస్తోంది. వాటికి దరఖాస్తు చసుకోవాలని టెస్లా కంపెనీ భావిస్తోంది. స్థానికంగా కర్మాగారం కోసం 500 మిలియన్ల డార్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉంటే, వాహన తయారీదారుడు ఏటా 8 వేల కార్లను 15 శాతం కస్టమ్స్ సుంకం రేటుతో దిగుమతి చేసుకోవడానికి వీలు కలుగుతుంది. ఎలోన్ మస్క్ కంపెనీ పెట్టుబడులను ఆకర్షించడానికి అనేక రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. కార్ల యూనిట్ ను తమ రాష్ట్రంలో పెట్టాలని కోరుతున్నాయి. దాని కోసం వివిధ రాయితీలను కూడా ప్రకటిస్తున్నాయి. ముఖ్యంగా గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ ముందంజలో ఉన్నాయి. చైనాతో ఉన్న దౌత్యపరమైన సమస్యల కారణంగా అక్కడి నుంచి కార్లను దిగుమతి చేసుకోకూడదన్న భారత్ డిమాండ్ పై ఎలోన్ మస్క్ సానుకూలంగా స్పందించారు. జర్మనీ నుంచి దిగుమతి చేసుకోవడానికి అంగీకరించారు. ప్రస్తుతం బెర్లిన్ లోని ఓ కంపెనీలో టెస్లా మోడల్ వై కార్లు ఉత్పత్తి జరుగుతోంది. ఇప్పుడు అక్కడ మన దేశానికి దిగుమతి చేసుకోనున్న కార్లను తయారు చేస్తారు. ఇక్కడి అలవాటుకు అనుగుణంగా కుడిచేతి స్టీరింగ్ కార్లను తయారు చేయనున్నారు. ముంబైలోని బీకేసీ వ్యాపార జిల్లాలో, న్యూఢిల్లీలోని ఏరోసిటీలో టెస్లా తన షోరూమ్ లను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ లోనే రిటైల్ విక్రయాలు ప్రారంభించాలనుకుంటోంది. ఈ నేపథ్యంలో ముంబై, పూణే కేంద్రాలుగా అనేక ఉద్యోగాలకు అభ్యర్థులను కోరుతూ టెస్లా లింక్డ్ ఇన్ లో ప్రకటనలను పోస్టు చేసింది. దీంతో టెస్లా ఎంట్రీకి రంగం సిద్ధమైనట్టు తెలుస్తోంది.

# మూడు గంటల్లోనే చెన్నై టు కోల్‌కత్తా..

### జలరవాణాలో నూతన టెక్నాలజీ

చెన్నై నుంచి కోల్‌కతాకు కేవలం మూడు గంటల్లో జిప్ ద్వారా ప్రయాణించవచ్చని ఐఐటీ-మద్రాస్ ఇంక్యుబేషన్ సెల్ మద్దతు ఉన్న ఓ స్టార్టప్ ప్రతినిధులు చెబుతున్నారు. ఏరో ఇండియా 2025 సందర్భంగా వాటర్‌ఫ్లై టెక్నాలజీస్ స్టార్టప్ ప్రతినిధులు ఈ కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి కంపెనీ వింగ్-ఇన్-గ్రౌండ్ క్రాఫ్ట్‌లైన ఎలక్ట్రిక్ సీగ్లైడర్‌ల ద్వారా అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని చెబుతున్నారు. నీటి నుంచి టేకాఫ్ చేసి నాలుగు మీటర్ల ఎత్తులో ఎగరడానికి వీలు కల్పించే డిజైన్‌ను ద్వారా ఇది సాధ్యమనేనని పేర్కొంటున్నారు. కోల్‌కతా నుంచి చెన్నైకి డబ్ల్యూఐజీ క్రాఫ్ట్‌లో ప్రయాణించడానికి 1,600 కి.మీ ప్రయాణానికి సీటుకు కేవలం రూ. 600 మాత్రమే ఖర్చవుతుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా టిక్కెట్ ధర తక్కువ ఉండడంతో ఎక్కువ మంది ఇది ఎలా సాధ్యం అంటూ చర్చించుకోవడం విశేషం. డబ్ల్యూఐజీ క్రాఫ్ట్ ద్వారా విమానం కంటే 10 రెట్లు మెరుగైన ఇంధన సామర్థ్యంతో ప్రయాణాలు చేయవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఎయిర్‌బస్ ఏ320 లేదా బోయింగ్ 737లో చెన్నై నుంచి కోల్‌కతాకు వెళ్లే విమానం దాదాపు 2.5 నుండి 3 టన్నుల ఏవియేషన్ టర్బైన్ ఇంధనం అవసరం అవుతుంది. అయితే ఏవియేషన్ టర్బైన్ ఇంధనం ధర కొన్ని నగరాల్లో కిలోలీటర్‌కు రూ.95000 నుంచి మరికొన్ని నగరాల్లో రూ.98000 వరకు ఉంటుంది. ముఖ్యంగా డబ్ల్యూఐజీ క్రాఫ్ట్ ఫ్లాట్ డిజైన్ కారణంగా అత్యంత వేగంగా వెళ్లవచ్చు. అలాగే విమానాలు టేకాఫ్ అయిన తర్వాత అధిక ఎత్తుకు ఎగిరిన తర్వాత ప్రయాణిస్తుంది. అయితే డబ్ల్యూఐజీ క్రాఫ్ట్ టెక్నాలజీ ఎక్కువ ఎత్తు ఎగరాల్సిన అవసరం లేదు. నీటి ఉపరితలం నుంచే ప్రయాణించే సౌకర్యం ఉండడంతో తక్కువ ఇంధన అవసరం అవుతంది. డబ్ల్యూఐజీ క్రాఫ్ట్ ప్రణాళిక ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. ఏరో ఇండియాలో డిజైన్ మాత్రమే ప్రదర్శించారు. వాటర్‌ఫ్లై టెక్నాలజీస్ స్టార్టప్ కంపెనీ ఏప్రిల్ 2025 నాటికి 100 కిలోల ప్రోటోటైప్‌ను అభివృద్ధి చేయాలని, ఆ తర్వాత సంవత్సరం చివరిలో ఒక టన్ను ప్రోటోటైప్‌ను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. వచ్చే ఏడాది నాటికి 20 సీట్ల సామర్థ్యంతో పూర్తి స్థాయి వెర్షన్‌ను ఆశించవచ్చని వాటర్‌ఫ్లై తెలిపింది. ఈ కంపెనీ ప్రస్తుతం ఐఐటీ మద్రాస్ నుంచి గ్రాంట్లను పొందింది.



# లేటెస్ట్ అప్‌డేట్స్‌తో రోనిన్ విడుదల

గతేడాది గోవాలో జరిగిన మోటోసోల్ ఈవెంట్ లో టీవీఎస్ రోనిన్ బైక్ ను ఆవిష్కరించారు. ప్రస్తుతం అప్ డేట్ చేసిన వెర్షన్ మార్కెట్ లోకి విడుదలైంది. 2025 మోడల్ వెర్షన్ ను రెండు కొత్త రంగులు, భద్రతా ఫీచర్లతో అప్ గ్రేట్ చేశారు. అలాగే డ్యూయల్ చానల్ ఏబీఎస్ ఇప్పుడు మిడ్ స్పెక్ డీఎస్ వేరియంట్ నుంచి అందుబాటులోకి వచ్చింది. గతంలో టాప్ స్పెక్ టీడీ ట్రిమ్ లో మాత్రమే లభించేది. రోనిన్ బైక్ ధర రూ.1.35 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.1.68 లక్షల వరకూ ఉంటుంది. దీనిలోని స్పెషల్ ఎడిషన్ కూడా మన దేశంలో అందుబాటులో ఉంది. దాని ధరను రూ.1.72 లక్షలుగా నిర్ధారణ చేశారు. ఈ బైక్ లో 225.9 సీసీ సింగిల్ సిలిండర్, ఆయిల్ కూల్డ్ ఇంజిన్ పాత బైక్ మాదిరిగానే ఉన్నాయి. ఇంజిన్ నుంచి 20.1 హెచ్పీ, 19.93 ఎన్ఎం టార్కు విడుదల అవుతుంది. స్లిప్, అసిస్ట్ క్లచ్ తో 5 స్పీడ్ గేర్ బ్యాక్స్ ను జత చేశారు. గత మోడల్ లోని టాప్ వేరియంట్ లో డ్యూయల్ చానల్ యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ఉండేది. ఇప్పుడు కొత్త వెర్షన్ లో దాన్ని తీసుకువచ్చారు. సీటు తో పాటు అనేక వాటిని రీడిజైన్ చేశారు. హెచ్ లైట్ చుట్టూ కొన్ని మార్పులు తీసుకువచ్చారు. ఇక ఇంజిన్ పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది లీటర్ పెట్రోలుకు దాదాపు 42 కిలోమీటర్ల వరకూ మైలేజీ ఇస్తుంది. రైడర్లకు అవసరమయ్యే అనేక ఆధునిక ఫీచర్లను కొత్త బైక్ లో ఏర్పాటు చేశారు. బ్లూటూత్ కనెక్టివిటీ ఉన్న డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్ ఆకట్టుకుంటోంది. దీని వల్ల రైడింగ్ చాలా సులభంగా ఉంటుంది. అలాగే సీటు కూడా చాలా కంఫర్టుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. తక్కువ వేగంతో వెళుతున్నప్పుడు ఇంజిన్ ఆగిపోకుండా ఉండటానికి గ్లైడ్ త్రూ ట్రాఫిక్ ఫంక్షన్ ఉంది. ఏబీఎస్ సిస్టమ్ తో పాటు అడ్జస్ట్ బుల్ క్లచ్, బ్రేక్ లివర్లు, సైడ్ స్టాండ్ కట్ ఆఫ్ సెన్సార్, ఎల్ఈడీ హెడ్ ల్యాంపులు, టెయిల్ ల్యాంపులు, టర్న ఇండికేటర్లను ఏర్పాటు చేశారు. సైలెంట్ స్టార్టర్ ఆప్షన్ దీనికి అదనపు ఆకర్షణగా ఉంటుంది.



# వడ్డీ రేట్లను తగ్గించిన పిఎన్‌బి




ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించింది. దాదాపు ఐదేళ్ల తర్వాత ఆర్‌బిఐ ఇటీవల రెపో రేటును పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పిఎన్‌బి రిటైల్ రుణాలపై 25 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లకు కోత పెట్టింది. సవరించిన వడ్డీ రేట్లు ఫిబ్రవరి 10 నుంచే అమల్లోకి వచ్చాయని పిఎన్‌బి గురువారం వెల్లడించింది. గృహ రుణాలతో పాటు, కారు, ఎడ్యుకేషన్, పర్సనల్ లోన్లపై ఈ తగ్గింపు వర్తించనుందని తెలిపింది. తాజా సవరణతో పిఎన్‌బిలో గృహ రుణాల ప్రారంభ రేటు 8.15 శాతంగా ఉండనుంది. దీంతో రూ.లక్ష రుణానికి ఇఎంఐ రూ.744గా ఉంటుందని బ్యాంకు తెలిపింది. ఆటోమొబైల్ రుణాలపై 8.50 శాతం, విద్యా రుణాలపై 7.85 శాతం, వ్యక్తిగత రుణాలపై 11.25శాతం నుంచి వడ్డీ రేట్లు ప్రారంభం అవుతున్నాయని పేర్కొంది. ఇటీవలే దిగ్గజ విత్త సంస్థ ఎస్‌బిఐ కూడా రుణాలపై పావు శాతం వడ్డీ రేట్లను తగ్గించిన విషయం తెలిసిందే.

# ఇక గూగుల్ పే బాదుడు

ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక గూగుల్ పే తన వినియోగదారులకు షాక్ ఇచ్చింది. క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డులతో గూగుల్ పే నుంచి చేసే చెల్లింపులపై కన్వీనియన్స్ ఫీజు వసూలు చేయడం ప్రారంభించింది. విలువను బట్టి 0.5 నుంచి 1 శాతం వరకు ఛార్జ్ వసూలు చేయనుంది. దీంతో ముఖ్యంగా కరెంట్ బిల్లులు, గ్యాస్ బుకింగ్ చెల్లింపుల వినియోగదారులపై భారం పడనుంది. ఇతర ఫిన్‌టెక్ సంస్థలు పేటియం, ఫోన్‌పే సంస్థలు ఇప్పటికే ఈ తరహా ఫీజును వసూలు చేస్తోన్నాయి. ఇప్పటి వరకు ఉచితంగా అందించిన గూగుల్ పే కూడా ఇకపై బాదుడును షురు చేసింది. గూగుల్‌పేలో ఇటీవల క్రెడిట్ కార్డ్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లించిన ఓ వినియోగదారుడిపై రుసం వసూలు చేసినట్లు జాతీయ మీడియాలో ఓ కథనం వచ్చింది. తాను చెల్లించిన కరెంట్ బిల్‌పై రూ.15 కన్వీనియన్స్ ఫీజు రూపంలో గూగుల్ పే వసూలు చేసినట్లు ఆ వ్యక్తి తెలిపారు. కాగా ఈ ఛార్జీలు అందరికీ వర్తిస్తాయా లేదా అనేది గూగుల్ పే స్పష్టం చేయాల్సి ఉంది. యుపిఐ లావాదేవీలకు మాత్రం ఈ ఛార్జీలు వర్తించవని తెలుస్తోంది. గతేడాది నుంచే మొబైల్ రీఛార్జీలపై రూ.3 వసూలు చేస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 12 వేల కోట్ల యుపిఐ చెల్లింపులు నమోదయ్యాయి.




# మేక్ ఇన్ ఇండియాకు టెస్లా తూట్లు..!

ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చెప్పుకొంటున్న మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి టెస్లా తూట్లు పెడుతోంది. ఆ కంపెనీ జపాన్‌లో తయారు చేసిన కార్లను రెడీమేడ్‌గా తెచ్చి భారత్‌లో విక్రయించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుందని రిపోర్టులు రావడమే ఇందుకు నిదర్శనం. ప్రపంచంలోని వివిధ దేశాల్లో కార్లు తయారు చేస్తున్న టెస్లా కంపెనీ ఇప్పట్లో భారత్‌లో ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నట్లు సమాచారం. దిగుమతి చేసిన కార్లనే ఇక్కడ విక్రయించాలని భావిస్తోంది. జర్మనీ రాజధాని బెర్లిన్‌లోని తమ అతిపెద్ద గిగా ఫ్యాక్టరీలో తయారయిన కార్లను భారత్‌కు ఎగుమతి చేయాలని యోచన. భారత ప్రభుత్వ కొత్త ఇవి పాలసీ ప్రకారం విద్యుత్ కార్ల దిగుమతికి సంబంధించి రూ.4,150 కోట్ల పెట్టుబడులకు హామీ ఇస్తే 15 శాతం సుంకం మాత్రమే విధించనుంది. దీంతో ప్రతీ ఏడాది 8,000 వాహనాలను దిగుమతి చేసుకోవడానికి వీలుంది. దేశీయంగా తయారీలో స్థానికంగా ముడిసరకు సమకూర్చుకోవాలన్న నిబంధన కూడా ఉంది. కాగా.. బెర్లిన్‌లో టెస్లా వై మోడళ్లు తయారవుతున్నాయి. వీటిని తొలుత భారత్‌కు ఎగుమతి చేయాలని యోచిస్తోంది. టెస్లా ప్లాంట్‌ను ఎలాగైన తాము దక్కించుకోవాలని గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోటాపోటీగా ఉన్నాయి. భారత్‌లో



తయారీ ప్లాంట్ నెలకొల్పాలని టెస్లాకు ఓ దశలో యోచన ఉన్నప్పటికీ.. దానికి ట్రంప్ మోకాలడ్డు వేశారని నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబట్టారు. ప్రపంచంలోని ప్రతీ దేశం తమను వాడుకోవాలని ప్రయత్నిస్తోందని ఎలన్‌మస్క్‌తో కలిసి పాల్గొన్న ఓ కార్యక్రమంలోనే ట్రంప్ వ్యాఖ్యానించారు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ శుభారంభం



2025 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ తొలి స్కోరు బోర్డులో 228 పరుగులు చేసింది. 229 పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు 21 బంతులు మిగిలి ఉండగానే 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 101 పరుగులతో అజేయ ఇన్నింగ్స్ ఆడిన శుభ్‌మన్ గిల్టీమ్ ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. అంతకుముందు బంగ్లాదేశ్‌కు చెందిన ఐదుగురు బ్యాట్స్‌మెన్‌లను మహ్మద్ షమీ అవుట్ చేశాడు. దుబాయ్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. స్కోరు 35కి చేరుకునే సమయానికి బంగ్లాదేశ్ జట్టులో సగం మంది పెవిలియన్‌కు చేరుకోవడంతో బంగ్లా 150 పరుగులు అయినా చేయగలదా అనే డౌట్ వచ్చింది. బంగ్లా బ్యాట్స్‌మెన్ తౌహిద్ హృదయ్, జకీర్ అలీ 154 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో బంగ్లాదేశ్ కష్టాల నుండి బయటపడింది. హృదయ్ 100 పరుగులు చేయగా, అలీ 68 పరుగులు చేశాడు. భారత్ బౌలింగ్‌లో మహమ్మద్ షమీ 5 వికెట్లు తీయగా, హర్షిత్ రాణా 3, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీశారు. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ క్యాచ్ డ్రాప్ కారణంగా అక్షర్ పటేల్ హ్యాట్రిక్ తీయలేకపోయాడు. శుభ్‌మన్ గిల్ తన వన్డే కెరీర్‌లో 8వ సెంచరీని నమోదు చేశాడు. బంగ్లాదేశ్‌పై గిల్ 101 పరుగులతో అజేయ సెంచరీ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 2 సిక్సర్లు కూడా బాదాడు. వన్డే మ్యాచ్‌ల్లో గిల్‌కి ఇది వరుసగా రెండో సెంచరీ. దీనికి ముందు ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో చివరి మ్యాచ్‌లో అతను 112 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. భారతదేశం నాల్గవ వికెట్ 144 పరుగుల వద్ద పడిపోయింది. ఆ తర్వాత గిల్ ఖూ రాహుల్‌తో కలిసి అజేయంగా 87 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడం ద్వారా భారత్‌కు విజయాన్ని ఖాయం చేశాడు. రాహుల్ 41 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ 41 పరుగులు చేశాడు. రోహిత్ తన వన్డే కెరీర్‌లో 11,000 పరుగులు కూడా పూర్తి చేశాడు. మరోవైపు విరాట్ కోహ్లీ కూడా ఫర్వాలేదనిపించాడు. బంగ్లాదేశ్‌పై అతను వ్యక్తిగత స్కోరు 22 వద్ద తన వికెట్ కోల్పోయాడు. శ్రేయస్ అయ్యర్ 15 పరుగులు, అక్షర్ పటేల్ 8 పరుగులు చేసి ఔటయ్యారు. మహ్మద్ షమీ తన కెరీర్‌లో ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక మ్యాచ్‌లో 5 వికెట్లు పడగొట్టడం తొలిసారి. దీంతో ఐసీసీ టోర్నీల్లో (ఛాంపియన్స్ ట్రోఫీ, వన్డే ప్రపంచకప్) మొత్తం 60 వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు రెండు టోర్నీల్లోనూ కలిపి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా షమీ నిలిచాడు.

## సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు బిగ్ న్యూస్..



ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమైంది. ఐసీసీ టోర్నీల్లో ప్రతిసారీ బలంగా కనిపిస్తున్న ఆస్ట్రేలియా జట్టు ఈసారి కాస్త బలహీనంగా కనిపిస్తోంది. గాయం కారణంగా వారి మ్యాచ్ విన్నింగ్ ప్లేయర్లు టోర్నీకి దూరంగా ఉండడమే దీనికి కారణం. ఇది కాకుండా కొందరు ఆసీస్ ఆటగాళ్లు ఖూూ 2025 నుండి నిష్క్రమించే ప్రమాదంలో ఉన్నారు. ఆస్ట్రేలియన్ కెప్టెన్ పాట్ కమిన్స్, ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్ వంటి మ్యాచ్ విన్నింగ్ ప్లేయర్‌లు గాయం కారణంగా ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నుండి వైదొలిగారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఆటగాళ్ల ఐపీఎల్ జట్ల టెన్షన్ కూడా కాస్త పెరిగింది. అయితే ఇప్పుడు ఈ ముగ్గురు బలమైన ఆటగాళ్లలో ఒకరు ఖూూ 2025 లో ఆడనున్నట్లు హింట్ ఇచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి పాట్ కమిన్స్ నిష్క్రమించిన తర్వాత ఈ టోర్నీలో ఆస్ట్రేలియా జట్టుకు స్టీవ్ స్మిత్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లండ్‌తో జరిగే మ్యాచ్‌తో ఆస్ట్రేలియా జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఇప్పుడు ఎతీఅఎనెవి.ఎశీఎ.ఖబ ప్రకారం.. పాట్ కమ్మిన్స్ ఖూూ ఆడటం గురించి ఇలా అన్నాడు. టీ20లో నాలుగు ఓవర్లు ఉంటాయి. కాబట్టి శారీరకంగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, ఆ తర్వాత జరిగే టెస్ట్ మ్యాచ్‌లకు ఇది చాలా మంచి సన్నాహకం. ఈ సమయంలో వచ్చే వారం నుండి బౌలింగ్ ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకున్నాను. ఐపీఎల్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాను అని కమ్మిన్స్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు పాట్ కమిన్స్ కెప్టెన్. గత సీజన్‌లో అతని కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉంది. జట్టు ఫైనల్స్‌కు చేరుకుంది. అయితే ఫైనల్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో సన్‌రైజర్స్ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. 2024 ఐపీఎల్ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్యాట్ కమిన్స్‌ను రూ.20.5 కోట్లకు కొనుగోలు చేసింది. ఇదే సమయంలో సన్‌రైజర్స్ మరోసారి తమ కెప్టెన్‌పై విశ్వాసం వ్యక్తం చేసింది. ఖూూ 2025 మెగా వేలానికి ముందు ఫ్రాంచైజీ కమిన్స్‌ను 18 కోట్ల రూపాయలకు ఉంచుకోవాలని నిర్ణయించుకుంది.

## విడిపోయిన చాహల్- ధనశ్రీ వర్మ..

టీమిండియా స్టార్ స్పిన్ బౌలర్లు యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడిపోయారు. వీరిద్దరు విడివిడిగా జీవిస్తున్నారని చాలా కాలంగా వీరి విడాకుల వార్తలు వస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేయడంతో చాహల్, ధనశ్రీ విడాకుల గురించి ఊహాగానాలు మొదలయ్యాయి. దైనిక్ జాగరణ్ ప్రకారం.. ఈ కేసుకు సంబంధించిన న్యాయవాది ప్రకారం యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకుల విచారణ బాంద్రా ఫ్యామిలీ కోర్టులో జరిగిందని తన నివేదికలో రాసింది. ఈ సమయంలో న్యాయమూర్తి వారిద్దరినీ కౌన్సెలింగ్ సెషన్‌కు కూడా అడిగారు. కానీ కౌన్సెలింగ్ సెషన్ కూడా వారి విడాకులను ఆపలేకపోయింది. ఆ తర్వాత వారి అంగీకారంతో చాహల్, ధనశ్రీల విడాకులను న్యాయమూర్తి ఆమోదించారు. గురువారం సాయంత్రం 4:30 గంటలకు న్యాయమూర్తి అధికారికంగా వారికి విడాకులు మంజూరు చేశారు. కోర్టులో విడాకుల విచారణ సందర్భంగా చాహల్, ధనశ్రీ వర్మ ఇద్దరూ 18 నెలలుగా ఒకరికొకరు విడివిడిగా నివసిస్తున్నారని చెప్పారు. వారిద్దరి పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీని కారణంగా అభిమానుల మనస్సులలో రకరకాల ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చాహల్, ధనశ్రీల విడాకులకు కారణం కూడా వెల్లడైంది. విచారణ సందర్భంగా వారిద్దరి మధ్య సఖ్యత లేదని కోర్టులో తేలింది. దీంతో ఇద్దరూ విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇప్పుడు చాహల్, ధనశ్రీ చట్టబద్ధంగా భార్యాభర్తలు కాదు. భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ 2020 సంవత్సరంలో వివాహం చేసుకున్నారు. అయితే ఇప్పుడు వివాహం అయిన 4 సంవత్సరాల తరువాత ఇద్దరూ విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. గురుగ్రామ్‌లో కొంతమంది ప్రత్యేక స్నేహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో వారిద్దరూ వివాహం చేసుకున్నారు.



## సౌరవ్ గంగూలీకి తప్పిన పెను ప్రమాదం

భారత మాజీ క్రికెటర్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు బుర్ద్వాన్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆయన కాన్వాయ్‌లోని కారును వెనుక నుంచి ఆయన మరో కారు ఢీకొట్టింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడకపోవడం విశేషం. భారత మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ ప్రయాణిస్తున్న కారు గురువారం దుర్గాపూర్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. సౌరవ్ గంగూలీ ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు బుర్ద్వాన్‌కు వెళుతుండగా దంతన్‌పూర్ సమీపంలో ఆయన కారును ట్రక్కు ఢీకొట్టింది. అకస్మాత్తుగా ట్రక్కు డ్రైవర్ బ్రేకులు వేశాడు. సడన్ బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న పలు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సౌరవ్ గంగూలీతో పాటు అతని కారులో ఎవరికీ గాయాలు కాకపోవడం ఉపశమనం కలిగించే విషయం. గంగూలీ కాన్వాయ్‌లోని రెండు వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వార్తలు వచ్చాయి. ప్రమాదంతో భయాందోళనకు గురైన వారంతా వాహనాల్లోంచి బయటకు వచ్చి బయట నిలబడ్డారు. సౌరవ్ గంగూలీ కూడా దాదాపు 10 నిమిషాల పాటు రోడ్డుపై నిలబడ్డాడు. పరిస్థితి సాధారణం కావడంతో గంగూలీ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అనంతరం బుర్ద్వాన్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సౌరవ్ గంగూలీ పాల్గొన్నారు.



సౌరవ్ గంగూలీ భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ మాజీ అధ్యక్షుడు అని మనకు తెలిసిందే. సౌరవ్ గంగూలీ భారత క్రికెట్ జట్టుకు అత్యుత్తమ, తెలివైన కెప్టెన్‌గా పేరు పొందాడు. సౌరవ్ గంగూలీ కెప్టెన్సీలో భారత క్రికెట్ జట్టు ఎన్నో రికార్డులను నెలకొల్పింది. అతని సమయంలో జట్టు విదేశాల్లో కూడా బాగా రాణించింది.

## రోహిత్ శర్మ ఓ మంచి రికార్డు!



ఫిబ్రవరి 20న ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు తన ప్రచారాన్ని ప్రారంభించింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో బంగ్లాదేశ్‌తో ఆడేందుకు భారత జట్టు వచ్చింది. ఈ మ్యాచ్‌లో ప్లేయింగ్ ఎలెవన్‌లో చేరిన వెంటనే రోహిత్ శర్మ పేరిట అవాంఛిత రికార్డు నమోదైంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడిన అతి పెద్ద భారతీయ ఆటగాడిగా (వయసు పరంగా) నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ శర్మ పేరిట అవాంఛనీయ రికార్డు నమోదైంది. భారత్ తరఫున ఛాంపియన్స్ ట్రోఫీ ఆడిన అతి పెద్ద వయసు ఆటగాడిగా నిలిచాడు. 2000 సంవత్సరంలో 37 ఏళ్ల 31 రోజుల పాటు ఆడిన ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన రాబిన్ సింగ్ రికార్డును బద్దలు కొట్టాడు. అయితే, ఇప్పుడు బంగ్లాదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రోహిత్ శర్మ రాబిన్‌ను వెనక్కి నెట్టాడు. 37 ఏళ్ల 269 రోజుల వయసులో బంగ్లాదేశ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన అతి పెద్ద వయసు కలిగిన భారతీయ ఆటగాడిగా రోహిత్ నిలిచాడు. బంగ్లాతో జరుగుతున్న మ్యాచ్‌లో రోహిత్ 13 పరుగులు చేయడం ద్వారా వన్డే కెరీర్‌లో 11 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. రోహిత్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో ఆడిన 3-మ్యాచ్‌ల %ాణ×% సిరీస్‌లో కూడా బాగా బ్యాటింగ్ చేశాడు. రెండవ మ్యాచ్‌లో సెంచరీ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో పాటు బంగ్లాదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో అతి తక్కువ ఇన్నింగ్స్‌లో 11 వేల పరుగులు పూర్తి చేసిన రెండో ఆటగాడిగా రోహిత్ శర్మ నిలిచాడు. అతను 261 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా, విరాట్ కోహ్లీ 222 ఇన్నింగ్స్‌ల్లోనే 11 వేల వన్డే పరుగులు పూర్తి చేశాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీలో చరిత్ర సృష్టించిన మహ్మద్ షమీ



బంగ్లాదేశ్‌పై మహ్మద్ షమీ 5 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. పరిమిత ఓవర్ల ఐసీసీ టోర్నీల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. ఈ విషయంలో అతను జహీర్ ఖాన్ రికార్డును సైతం బద్ధలు కొట్టాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో మహ్మద్ షమీ చరిత్ర సృష్టించాడు. అతను జకర్ అలీ రూపంలో తన 200వ వన్డే వికెట్‌ను పూర్తి చేశాడు. మిచెల్ స్టార్క్ తర్వాత వన్డే ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 200 వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి మ్యాచ్ మహ్మద్ షమీకి 104వ వన్డే మ్యాచ్. ఈ మ్యాచ్‌లో షమీ తొలి ఓవర్‌లోనే వికెట్ తీశాడు. అతను సౌమ్య సర్కార్‌ను సున్నా వద్ద బౌల్డ్ చేశాడు. పవర్‌ప్లేలోనే మెహందీ హసన్ రూపంలో మరో భారీ వికెట్‌ను తీశాడు. జాకర్ అలీ 68 పరుగులు చేసి ఆడుతుండగా.. 43వ ఓవర్ నాలుగో బంతికి విరాట్ కోహ్లీకి క్యాచ్ ఇచ్చి షమీ బౌలింగ్‌లో ఔటయ్యాడు. దీంతో షమీ తన 200వ వన్డే వికెట్‌ను పూర్తి చేసుకున్నాడు. వన్డేల్లో వేగంగా 200 వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా షమీ నిలిచాడు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ 102 మ్యాచ్‌లలో ఈ సంఖ్యను సాధించి నంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. షమీ 104 మ్యాచ్‌ల్లో 200 వికెట్లు పూర్తి చేశాడు. పరిమిత ఓవర్లలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా షమీ నిలిచాడు. ఈ విషయంలో అతను 44 మ్యాచ్‌ల్లో 71 వికెట్లు తీసిన జహీర్ ఖాన్‌ను వెనక్కి నెట్టాడు. అయితే ఇప్పుడు షమీ 33 మ్యాచ్‌ల్లో 74 వికెట్లు పడగొట్టి పెద్ద అచీవ్‌మెంట్‌ను తన పేరిట నమోదు చేసుకున్నాడు. దీంతోపాటు వన్డేల్లో అత్యంత వేగంగా 200 వికెట్లు తీసిన రెండో ఆటగాడిగా మహమ్మద్ షమీ నిలిచాడు.

## అక్షర్ హ్యాట్రిక్ మిస్..

బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత స్పిన్నర్ అక్షర్ పటేల్ తృటిలో హ్యాట్రిక్ సాధించే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. టీ మిండియా కెప్టెన్ రోహిత్ శర్మ క్యాచ్ జారవిడవడంతో అక్షర్ హ్యాట్రిక్ ఛాన్స్ చేజారింది. అయితే క్యాచ్‌ను విడిచి పెట్టిన రోహిత్ వెంటనే అక్షర్ క్షమాపణలు చెప్పాడు. అక్షర్ బంగ్లా ఇన్నింగ్స్‌లో 9వ ఓవర్‌ను వేశాడు. రెండో బం తికే ఓపెనర్ తంజిద్‌ను ఔట్ చేశాడు. తర్వాతి బంతికే సీనియర్ ఆటగాడు ముష్ఫికుర్ రహీం (0)ను కూడా వెనక్కి పంపాడు. ఈ రెండు క్యాచ్‌లను కూడా వికెట్ కీపర్ కెఎల్ రాహుల్ పట్టాడు. తంజిద్, రహీం ఔటైన తర్వాత జాకేర్ అలీ కూడా స్లిప్‌లో దొరికిపోయేవాడే. కానీ చేతికందిన బంతిని స్లిప్‌లో ఉన్న టీమిండియా కెప్టెన్ రోహిత్ చేజార్చాడు. దీంతో అక్షర్ హ్యాట్రిక్ చేసే అవకాశాన్ని కోల్పోక తప్పలేదు. ఇక క్యాచ్‌ను విడిచి పెట్టిన రోహిత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. తాను చేసిన పొరపాటుకు పశ్చాత్తాపపడ్డాడు. అంతేగాక ఆ వెంటనే ఎలాంటి ఆలస్యం చేయకుండా సహచరుడు అక్షర్‌కు క్షమాపణ చెప్పేశాడు.



జై భీమ్ POWER OF PEOPLE

# చావా తెలుగులో రిలీజ్ లేనట్టేనా?



ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలన్నట్టు ఒక సినిమాని మల్టీ లాంగ్వేజెస్ లో రిలీజ్ చేయాలనుకున్నప్పుడు వీలైనంత త్వరగా ఆ పని చేసేయాలి. చావా టీమ్ ఈ సూత్రం మర్చిపోయింది. కేవలం హిందీ వెర్షన్ ని విడుదల చేసి ఇతర బాషల నుంచి డబ్బింగ్ కోసం వస్తున్న డిమాండ్ చూసి ఏం చేయాలో అర్థం కాక తల పట్టుకుంటోంది. నిజానికి ఇలా జరగడానికి కారణం లేకపోలేదు. శంభాజీ మహారాజ్ మరాఠా వీరుడు. ఉత్తరాది రాష్ట్రాలు తప్ప బయట వాళ్ళు దీన్ని అంతగా రిసీవ్ చేసుకోరేమోననే అనుమానంతో వెనుకడుగు వేశారు. తేడా కొడితే పబ్లిసిటీ ఖర్చులు కూడా రావని వాళ్లకు తెలుసు. దాంతో ఎందుకొచ్చిన రిస్క్ లెమ్మని చావా అనువాదం చేయకుండా వదిలేశారు. నిజంగా తెలుగులో డబ్ చేసి ఉంటే బ్రహ్మాండమైన ఆదరణ దక్కేదా అంటే ఖచ్చితంగా ఔనని చెప్పలేం. ఎందుకంటే గతంలో జోధా అక్బర్, బాజీరావు మస్తానీ లాంటివి హిందీలో తప్ప మిగిలిన భాషల్లో అద్భుతాలు చేయలేదు. తానాజీ ఒరిజినల్ కే పరిమితమయ్యింది. ఇవే కాదు చావా నిర్మాణ సంస్థ మాడాక్ నిర్మించిన గత చిత్రం స్త్రీ 2 సైతం డబ్బింగ్ కి నోచుకోలేదు. వందల కోట్లు వసూలు చేస్తున్న టైంలోనూ నిర్ణయం మార్చుకోలేదు. సో ఇప్పటికిప్పుడు చావాని డబ్బింగ్ చేసి వదిలితే స్పందన దక్కడం అనుమానమే. ఇక్కడింకో రిస్కుంది. ఇటీవలే గేమ్ ఛేంజర్, స్కై ఫోర్స్ లాంటి ప్యాన్ ఇండియా సినిమాలను వేధించిన హెచ్డీ పైరసీ చావాకు మొదటి రోజే అంటుకుంది. ఆన్ లైన్లో దొంగతనంగా చూసిన వాళ్ళు తక్కువేం లేరు. ఒకవేళ ఇది జరగకపోయి ఉంటే నెంబర్లు మరింత భారీగా నమోదయ్యేవని ట్రేడ్ అభిప్రాయపడుతోంది.

## కెజిఎఫ్ మించి ఎన్‌టిఆర్ మూవీ



జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎప్పుడెప్పుడాని ఎదురు చూసిన ప్రశాంత్ నీల్ ప్యాన్ ఇండియా మూవీ షూటింగ్ నిన్న మొదలైపోయింది. మూడు వేల జూనియర్ ఆర్టిస్టులతో కీలక ఘట్టం షూట్ చేశారు. తారక్ లేకపోయినా ఒక ముఖ్యమైన ఎపిసోడ్ తాలూకు లీడ్‌గా దీని గురించి చెబుతున్నారు. ఇది కాసేపు పక్కనపెడితే అసలు నీల్ ఏ బ్యాక్ డ్రాప్‌తో ఈ సినిమా రూపొందిస్తున్నాడనే సస్పెన్స్ అందరిలోనూ ఉంది. దీనికి సంబంధించిన కొన్ని ఇంటరెస్టింగ్ లీక్స్ అంచనాలు ఎక్కడికో తీసుకెళ్లేలా ఉన్నాయి. ఇన్ సైడ్ టాక్ ప్రకారం కథా నేపథ్యం గోల్డెన్ ట్రయాంగిల్ అంటే స్వర్ణ త్రిభుజం చుట్టూ తిరుగుతుంది. ఈశాన్య మయన్మార్, వాయువ్య థాయ్‌లాండ్, ఉత్తర లావోస్‌లను కలుపుతూ ఏర్పడిన అతి పెద్ద కొండ ప్రాంతమే గోల్డెన్ ట్రయాంగిల్. ఒకప్పుడు అంటే 1950 ప్రాంతంలో నల్లమందు తయారీకి ప్రసిద్ధి చెందింది. ప్రపంచంలోకెల్లా అత్యధిక ఉత్పత్తి ఇక్కడే జరిగేది. ప్రమాదకరమైన డ్రగ్ హెరాయిన్ సైతం పండేది. పది పదిహేను సంవత్సరాల క్రితం వరకు మాఫియా సామ్రాజ్యాలకు ఇది అడ్డాగా నిలిచింది. ఇండియాకు సరఫరా అయ్యేది. 1970 సమయంలో ఈ దందా వందల వేల కోట్ల వ్యాపారానికి దారి తీసినప్పుడు ఏర్పడిన విపరీత పరిస్థితులను ఆధారం చేసుకుని వాటి మధ్య పుట్టిన నాయకుడిగా తారక్ పాత్రను డిజైన్ చేశారట. అంటే కెజిఎఫ్, సలార్‌లని మించి డార్క్ వరల్డ్‌ని ఎన్టీఆర్ నీల్ సినిమాలో చూడబోతున్నాం.

## ప్రభాస్ 'స్పిరిట్' కోసం సర్వం సిద్ధం!

ప్రస్తుతం ది రాజా సాబ్, ఫౌజీ ఒకేసారి సెట్ల మీద పెట్టిన ప్రభాస్ ఎప్పుడప్పుడు స్పిరిట్ మొదలుపెడతాడాని అభిమానులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. బాహుబలి స్టార్, యానిమల్ డైరెక్టర్ కాంబో అంటే ప్యాన్ ఇండియా స్థాయిలో మోత మోగడం ఖాయం. అసలు షూటింగ్ ప్రారంభం కాకముందే దీనికి ఓ స్థాయిలో బిజినెస్ ఎంక్వయిరీలు వస్తున్నాయంటే క్రేజ్ ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. సందీప్ రెడ్డి వంగా ఆల్రెడీ స్క్రిప్ట్ లాక్ చేశాడు. ప్రభాస్ లుక్ కు సంబంధించి స్కెచ్చులు రెడీ అయ్యాయి. డార్లింగ్ ఫ్రీ అవ్వగానే ఫోటో షూట్ చేసి వాటితోనే అనౌన్స్ మెంట్ ఇవ్వాలనే ప్లాన్ ఉందట. తాజాగా వినిపిస్తున్న అప్డేట్ ప్రకారం స్పిరిట్ చిత్రీకరణ మే నుంచి మొదలవ్వొచ్చు. కీలక ఆర్టిస్టుల డేట్లు దొరకని కారణంగా షెడ్యూలింగ్ చేయడం సందీప్ వంగాకు కష్టంగా మారిందట. ప్రస్తుతం ఆ సమస్య పరిష్కారం అయినట్టు చెబుతున్నారు. కీలకమైన రెండు పాత్రలకు సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ ఇద్దరినీ తీసుకున్నారనే లీక్ ఉంది కానీ అదెంత వరకు నిజమో అఫీషియల్ గా బయటికి వస్తే కానీ చెప్పలేం. ఇండియన్ స్క్రీన్ మీద ఇప్పటిదాకా చూడని మోస్ట్ వయొలెంట్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో ప్రభాస్ విశ్వరూపం చూస్తారని యూనిట్ తెగ ఊరిస్తోంది. యాక్షన్ ఎపిసోడ్స్ ఓ రేంజ్ లో ప్లాన్ చేశారట. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ తర్వాత సందీప్ వంగా చేస్తున్న మూవీ కావడంతో అంచనాలు ఎక్కడికో వెళ్లిపోతున్నాయి.



# పవర్‌ఫుల్ కథతో 'శివంగి'

ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలలో దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'శివంగి'. ఫస్ట్ కాపీ మూవీస్ బ్యానర్ పై నరేష్ బాబు పి. నిర్మించిన పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ ఇది. జాన్ విజరు, డాక్టర్ కోయ కిషోర్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా గురువారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని డైరెక్టర్ అనిల్ రావిపూడి లాంచ్ చేశారు. ఈ సినిమా ఎంత పవర్ ఫుల్, సెన్సేషనల్ కథతో ఉండబోతోందో ఫస్ట్ లుక్ చెప్పకనే చెప్పింది. నల్లలుంగీ, చొక్కాతో కాళ్ళపై కాళ్ళు వేసుకొని సోఫాలో డైనమిక్‌గా కూర్చున్న ఆనంది లుక్ స్టన్నింగ్ ఉంది. ఉమెన్ సెంట్రిక్ సినిమాలలో 'శివంగి' గ్రౌండ్ బ్రేకింగ్ కథ, స్క్రీన్‌ప్లేతో ఉండబోతోంది. ఫస్ట్‌లుక్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. ఈ సినిమా పోస్ట్-ప్రొడక్షన్ చివరి దశకు చేరుకుంది. మార్చి 7న ఈ సినిమాని రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ తెలియజేశారు.



## గతం ఎప్పుడూ నిశ్శబ్దంగా ఉండదు!



ఒక భారతీయ చిత్రం.. దాదాపు పది భాషల్లో రీమేక్ కావడం, అందులో సింహాలీస్ (శ్రీలంక), చైనీస్ భాషలు కూడా ఉండడం అంటే సామాన్యమైన విషయం కాదు. మలయాళ చిత్రం 'దృశ్యం' ఈ ఘనతే సాధించింది. ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే బెస్ట్ థ్రిల్లర్ల లిస్టు తీస్తే.. అందులో 'దృశ్యం' అగ్ర భాగాన ఉంటుందనడంలో సందేహం లేదు. భాషా భేదం లేకుండా అందరూ ఈ కథను ఆదరించారు. మలయాళంలో బ్లాక్ బస్టర్ అయ్యాక తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, బెంగాలీ భాషల్లో ఈ చిత్రాన్ని రీమేక్ చేస్తే అన్ని చోట్లా ఘనవిజయం సాధించింది. చైనీస్, సింహాలీస్ లాంటి విదేశీ భాషల్లో సైతం ఈ చిత్రం రీమేక్ అయి మంచి ఫలితాన్ని అందుకోవడం విశేషం. 'దృశ్యం'కు కొనసాగింపుగా మోహన్ లాల్-జీతు జోసెఫ్ జోడీ 'దృశ్యం-2' తీస్తే అది కూడా అద్భుత స్పందన తెచ్చుకుంది. కరోనా టైంలో నేరుగా ఓటీటీలో రిలీజై ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. దీనికి కొనసాగింపుగా 'దృశ్యం-3' కూడా ఉంటుందనే సంగతి ముందే ఖరారైంది. ఇప్పుడీ చిత్రం గురించి హీరో మోహన్ లాల్ ఇంకో అప్‌డేట్ ఇచ్చాడు. 'దృశ్యం-3' అతి త్వరలోనే మొదలు కాబోతున్న విషయాన్ని ఆయన ఒక సోషల్ మీడియా పోస్టు ద్వారా ఖరారు చేశారు. దర్శకుడు జీతు జోసెఫ్, నిర్మాత ఆంటోనీ పెరుంబవూర్‌లతో కలిసి ఉన్న ఒక ఫొటోను అభిమానులతో పంచుకున్న ఒక కామెంట్ కూడా జోడించారు. "గతం ఎప్పుడూ నిశ్శబ్దంగా ఉండదు. దృశ్యం-3 రాబోతోంది" అని మోహన్ లాల్ పేర్కొన్నారు.

## బర్త్‌డే కానుకగా టీజర్ రిలీజ్



నాని నటిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ 'హిట్ 3 : ది థర్డ్ కేస్'. శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్' సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్ర గ్లింప్స్, పోస్టర్‌లకు ఇప్పటికే అద్భుతమైన స్పందన లభించడంతో, భారీ అంచనాలు నెలకొన్నాయి. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ వేగంగా జరుగుతోంది.
ఈ చిత్ర టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. ఈ చిత్ర ఇంటెన్స్ టీజర్‌ను ఈనెల 24న నాని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నారు. ఈ చిత్ర ప్రధాన కథాంశం, నాని పోషిస్తున్న ఫెరోషియస్ అర్జున్ సర్కార్ క్యారెక్టర్‌తో పాటు మిగతా పాత్రల గురించి కీలక వివరాలను ఆవిష్కరించడానికి టీం సిద్ధంగా ఉంది. టీజర్ పోస్టర్‌లో నాని చేతిలో గొడ్డలి పట్టుకొని, తన పాదాల దగ్గర పడిపోయిన మనుషులతో కమాండింగ్ పోజిషన్‌లో కనిపిస్తున్నారు. ఈ బోల్డ్ ఇమేజ్ అతని పాత్ర తాలూకా ఫెరోషియస్, ఇంటెన్స్ నేచర్‌ని తెలియజేస్తోంది. ఈ చిత్రంలో నానికి జోడీగా శ్రీనిధి శెట్టి కథానాయికగా నటించింది. ఈ సినిమా మే 1వ తేదీన థియేటర్లలోకి రానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, డీవోపీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్), సౌండ్ మిక్స్: సురేన్ జి, లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాంధదపు.

# జీవీ ప్రకాష్ విడాకులకు ఆమె కారణమా?



గత కొన్నేళ్లలో దక్షిణాది సినీ పరిశ్రమలో విడాకుల వార్తలు పెరిగిపోయాయి. నాగచైతన్య-సమంత, ధనుష్-ఐశ్వర్య, జయం రవి-ఆర్తి, జీవీ ప్రకాష్ కుమార్-సైంధవి.. ఇలా దక్షిణాది ఇండస్ట్రీలో విడిపోయిన జంటలు చాలానే ఉన్నాయి. వీరిలో జీవీ-సైంధవి జంట విడాకులకు తమిళ హీరోయిన్ దివ్యభారతి కారణమంటూ గత ఏడాది సోషల్ మీడియాలో ఓ ప్రచారం సాగింది. .జస్ట్ రూమర్లు రావడం వరకు మామూలే కానీ.. ఈ విషయంలో దివ్యభారతిని తిడుతూ చాలామంది ఆమెకు మెసేజ్‌లు పంపారట. చాలామంది మహిళలే తనను తిట్టినట్లు దివ్యభారతి వెల్లడించింది. జీవీ-దివ్యభారతి గతంలో 'బ్యాచిలర్' అనే సినిమాలో కలిసి నటించారు. అందులో వాళ్లిద్దరి కెమిస్ట్రీ బాగా పండింది. ఇప్పుడు జీవీ-దివ్య కలిసి నటించిన 'కింగ్ స్టన్' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రమోషన్లో భాగంగా కలిసి ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న జీవీ, దివ్యభారతి.. ఈ విషయమై మాట్లాడారు. తాను, దివ్యభారతి మంచి స్నేహితులమని, అంతకుమించి తమ మధ్య ఏమీ లేదని జీవీ ప్రకాష్ స్పష్టం చేశాడు. సినిమా సెట్స్ దాటి బయట తాము కలవనే కలవమని అతను చెప్పాడు. తనకు, సైంధవికి విడాకులు కావడానికి తనే కారణమని సోషల్ మీడియాలో నిందించడం అన్యాయమని అతనన్నాడు.